ANDHRA JYOTI VIJAYAWADA. Regd 'No H/VJ 37

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

ఉదయం

★★★ Telephones 74212· 74343

సంపుటి 14
సంచిక 182

విజయవాడ, జనవరి 3, 1974 గురువారం

4 పేజీలు
18 పైసలు

123089

File Copy

14 వేల ఏళ్ళనాడే గుజరాత్‌లో ఖడ్గమృగాలు

బరోడా, జనవరి 2 — గుజరాత్ అడవులలో క్రీస్తుకుపూర్వం 12 వేల నుంచి ఎనిమిదివేల సంవత్సరాల మధ్య ఖడ్గమృగాలు వుండినట్లు నిదర్శనలు బయటపడినవి.

మహారాజా కాయోజీరావు యూనివర్శిటీ శాస్త్రవేత్త బృందం ప్రదర్శించిన ఒక వ్యాసంలో ఈ విషయం వెల్లడించారు.

మానవుని విధ్వంసక చర్యలవల్ల, కొత్త పరిసరాలకోసం మనవులలో అన్వేషణ దృష్టివల్ల ఇవి ఈ ప్రాంతంలో రూపుమాసిపోయి వుంటాయని వారు వివరించారు.

ఒంగోలునందు భారత-చైనా మిత్రమండలి ఆంధ్రప్రదేశ్ మహాసభ

6-1-74 — ఆదివారము

మహాసభ ప్రారంభం ఉదయం 9 గం॥లకు కల్యాణ మండపములో — సాయంత్రము 6 గం॥లకు బహిరంగసభ జరుగును.

ఉపన్యాసకులు:- పండిట్ సుందరలాల్, డాక్టరు వి. కె. దాసు, దేవియల్ లతీఫ్, హంపనాడ్ రహమాన్, మహాకవి శ్రీశ్రీ.

పై సభలలో ప్రజలెల్లరు విరివిగా పాల్గొన ప్రార్థన ఇట్లు,
ఆహ్వాన సంఘము.

అధిక ధరలకు నిరసనగా మహారాష్ట్ర బంద్

ఎత్మల్ జిల్లా గ్రామంవద్ద కాల్పులలో ఆర్గురి మృతి

బొంబాయి, పూనా, కొల్హాపూర్ పట్టణాలలో పౌరజీవితం స్తంభన



కోస్తా ప్రాంతీయ అభివృద్ధి సంఘం అధ్యక్షుడు
శ్రీ రేబాల దశరథరామిరెడ్డి

రాయలసీమ ప్రాంతీయ అభివృద్ధి సంఘం అధ్యక్షుడు
శ్రీ కె. బి. నరసప్ప

బొంబాయి, జనవరి 2 — ధరల పెరుగుదలకు నిరసనగా నేడు "మహారాష్ట్ర బంద్" జరిగింది. ప్రతిపక్షాలు, కార్మిక సంఘాలు ఈ బంద్ జరపాలని విజ్ఞప్తి చేశాయి.

బొంబాయి, పూనా, కొల్హాపూర్‌లలో పౌరజీవితం పూర్తిగా స్తంభించింది. నాగపూర్‌లో పాక్షికంగా బంద్ జరిగింది.

ఎట్‌మల్ జిల్లాలోని వని వద్ద దౌర్జన్య చర్యలకు తలపడిన సమూహంపై పోలీసులు జరిపిన కాల్పులలో ఆర్గురు చనిపోయారు. ఆరుగురికి తీవ్రంగా గాయాలు తగిలాయి.

బొంబాయిలో కొన్ని ప్రాంతాలలో చెదురుమదురు సంఘటనలు మినహా బంద్ ప్రశాంతంగా జరిగినట్టు పోలీసులు అన్నారు.

బొంబాయిలో సాధారణ పౌరజీవితం పూర్తిగా స్తంభించింది. బస్సులు, టాక్సీలు నడవలేదు.

రైళ్ళపై రాళ్ళవాన

రైళ్ళపై ప్రదర్శకులు రాళ్ళవాన కురిపించడంతో నేటి ఉదయం 10.00 గంటల నుంచి బొంబాయి శివార్ల రైళ్ళ రాకపోకలను (సబర్బన్) అధికారులు రద్దుచేశారు. అయితే నేటి మధ్యాహ్నంవరకు కేంద్ర రైల్వే అధికారులు ప్రతి అరగంటకు ఒక రైలు వంతున నామమాత్రంగా రైళ్ళను నడిపారు.

కళ్యాణ్‌లో రైళ్ళ నిలిపివేత

నిన్న అర్ధరాత్రి కొందరు ప్రదర్శకులు కళ్యాణ్ రైల్వే స్టేషన్‌లో ప్రవేశించి, రైల్వే సిబ్బందిని బెదరింపజేశారు. దీంతో దూరప్రాంతాల నుంచి బొంబాయి వచ్చే రైళ్ళు కళ్యాణ్‌వద్ద ఆగిపోయాయి.

బొంబాయినుంచి పోయే రైళ్ళుకూడా కళ్యాణ్‌వద్ద నిలిపివేశారు. నేటి ఉదయం నుంచి ఒక్క రైలు బొంబాయి నుంచి వెళ్ళడం లేదా బొంబాయికి రావడం జరగలేదు.

బొంబాయిలో ఫ్యాక్టరీల మూసివేత

బొంబాయిలో ఫ్యాక్టరీలన్నీ మూసివేశారు. మిల్లులు, ఆఫీసులు, దుకాణాలు, హోటల్స్, మార్కెట్లు, పాఠశాలలు, కళాశాలలు పూర్తిగా బంద్ చేశారు.

నిర్మానుష్యంగావున్న బొంబాయి వీధులు

బొంబాయి వీధులు జనసంచారం లేకుండా వున్నాయి

బొంబాయి వీధులు పిల్లలకు ఆటస్థలాలుగా మారాయి.

68 మంది అరెస్టు

బొంబాయిలో నిన్న రాత్రి పోలీసులు 68 మంది సంఘ విద్రోహులను అరెస్టు చేశారు.

సబర్బన్ రైలులో ఒక ప్రయాణికుడిపై చేయిచేసుకొన్నందుకు నేటి ఉదయం ఒకరిని అరెస్టుచేశారు.

పూనాలో 150 మంది అరెస్టు

పూనాలో 150 మందిని అరెస్టుచేశారు. కొల్హాపూర్‌లో 100 మందిని. నాగపూర్‌లో 60 మందిని అరెస్టుచేశారు.

బొంబాయి, జనవరి 2 — ధరల పెరుగుదలకు నిరసనగా నేడు "మహారాష్ట్ర బంద్" జరిగినట్టు ఇక్కడకు అందిన వార్తలను బట్టి తెలుస్తున్నది

వ్యాపార సంస్థలు, హోటళ్ళు, సినిమా హాలులు, కూరగాయల మార్కెట్లు, పాఠశాలలు, కళాశాలలు పూర్తిగా మూసివేశారు.

అయితే, బి. ఎస్. టి. యు. సి.కి పట్టుకుబడి కలిగిన పరిశ్రమలు మాత్రం మామూలుగా నడిచాయి.

వార్ధాలో బాష్పవాయువు

నాగపూర్, జనవరి 2 — ఇక్కడకు సుమారు 50 మైళ్ళ దూరంలోవున్న వార్ధాలో రాళ్ళు రువ్వుతున్న సమూహాన్ని చెదరగొట్టడానికి నేడు పోలీసులు 11 బాష్పవాయువు టపాలను ప్రేల్చారు.

ప్రతిపక్ష పార్టీల పిలుపు మనుసరించి నేడు వార్ధాలో పూర్తిగా బంద్ జరిగింది.

పోలీసులు అంతకు ముందు 30 మందిని ముందు జాగ్రత్తకోసం కస్టడీలోకి తీసుకున్నారు.

నాగపూర్‌లో పాక్షికంగా బంద్

నాగపూర్‌లో నేడు పాక్షికంగా బంద్ జరిగింది ఎక్స్‌ప్రెస్ మిల్లు కార్మికులు సమ్మె చేశారు. అయితే, దుకాణాలను తెరచారు. సిటీబస్సులు మామూలుగా నడుస్తున్నాయి.

కడచిన అర్ధరాత్రినుంచి బొంబాయిలో డిపో నుంచి ఆర్. టి. సి. బస్సులు నడవలేదు. బొంబాయి నగర వీధులలో చెత్త చెదారం గుట్టగుట్టలుగా కనిపిస్తున్నాయి.

థాణావద్ద కెమికల్ ఫ్యాక్టరీపై రాళ్ళు రువ్వారు. పోలీసు వ్యాన్‌పై కూడా బొంబాయిలో చెదురుమదురుగా రాళ్ళు రువ్వారు.

పశ్చిమ మహారాష్ట్ర మరట్వాడా ప్రాంతాలలో రోడ్డురవాణా బస్సులునిలిపివేశారు.

పూనాలో మేయర్ నాయకత్వాన కొందరు ప్రదర్శకులు రైళ్ళ రాకపోకలను నిలిపివేస్తూ రైలుమార్గంపై కూర్చున్నారు.

లోలివార్తలు

కడచిన అర్ధరాత్రి నుంచి ప్రారంభమైన "మహారాష్ట్ర బంద్" నేడు నగరంలో సాధారణ పౌర జీవితాన్ని స్తంభింపజేసింది

ప్రతిపక్షాలు, ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు మినహా మిగిలిన కేంద్ర కార్మిక సంఘాలు ఈ బంద్‌ని నిర్వహిస్తున్నాయి.

ఆస్పత్రులను, ప్రభుత్వ పాలనరవాసను, అగ్నిమాపక దళాలను కూడా బంద్‌నుంచి మినహాయించారు.

ప్రధాని ఇందిరా గాంధీ మొన్న న్యూఢిల్లీలో సంవత్సరాంతపు పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ముచ్చటించి నప్పటి చిత్రం

పరపతి సౌకర్యాలపై రిజర్వు బ్యాంకి ఆంక్షలు

ధరల పెరుగుదలకు కారణం కాగలదని పలువురు ప్రముఖ పారిశ్రామికులకు ఆందోళన

న్యూఢిల్లీ, జనవరి 2 — పరిశ్రమలకు బ్యాంకులు ఇచ్చే ఋణాలపై రిజర్వుబ్యాంకి ఇటీవల ఆంక్షలు విధించడంపట్ల పలువురు ప్రముఖ పారిశ్రామికులు నేడు ఆందోళన ప్రకటించారు. రిజర్వుబ్యాంకి గైకొన్న ఈ చర్యవల్ల ఎగుమతి వ్యాపారం దెబ్బతినడమే కాక దేశంలో ధరలుకూడా పెరిగిపోగలవని హెచ్చరించారు.

వాణిజ్య వ్యవహారాలలో ప్రభుత్వ సలహామండలి సమావేశంలో వారలా అన్నారు.

ఋణాలను శాస్త్రీయంగా అపుతూ రిజర్వుబ్యాంకి గైకొన్న ఈ నిర్ణయం శాస్త్రీయంగా ఎగుమతి సౌకర్యం లేకుండా చేయడమేనని పారిశ్రామికవేత్తలు వ్యాఖ్యానిస్తూ, ఎగుమతి వ్యాపారంచేసే పరిశ్రమలను రిజర్వుబ్యాంకి నిర్బంధంనుంచి మినహాయించాలని సలహా మండలిలోని ప్రతినిధులు, ముఖ్యంగా ఎగుమతి వ్యాపార ప్రతినిధులు సూచించారు.

ఈ సమావేశంలో భారతీయ పారిశ్రామిక వాణిజ్య మండలుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ భిర్‌రామ్, భారతీయ ఎగుమతి వ్యాపార సంస్థల సంఘం చైర్మన్ శ్రీ రౌనక్ సింగ్, అసోసియేటెడ్ చాంబర్స్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ శ్రీ ఎన్. ఎస్. ఖట్, భారతీయ జనపనార మిల్లుల సంఘం అధ్యక్షుడు శ్రీ జె. పి. గోయెంకా మాట్లాడుతూ అలా అన్నారు.

చరిత్రను సృష్టించిన "డక్కన్ క్వీన్"

పూనా, జనవరి 2 — 75 సంవత్సరాలలో ఎన్నడు విలవిలపోని "డక్కన్ క్వీన్" ఎక్స్‌ప్రెస్ నేడు ఆగిపోయింది.

అయినగుడు ప్రయాణికులున్నందున ఈ రైలును ఆపివేస్తున్నట్టు అధికారులు ప్రకటించారు. అయినగుడు ప్రయాణికులలోను నలుగురు ఫసయారు. ఒకరు భర్త్లాను ప్రయాణికులు పూనా — బొంబాయి మధ్య నడిచే ఈ ఎక్స్‌ప్రెస్ 192 కిలోమీటర్లు మూడు గంటలలో ప్రయాణం చేస్తుంది

శ్రీ గొతు లచ్చన్న, శ్రీ చౌదరి ప్రభృతులు అరెస్టు

విజయవాడ, జనవరి 2 — శ్రీ గొతు లచ్చన్న, శ్రీ తుమ్మల చౌదరి ప్రభృతులను నేటి సాయంత్రం ఇక్కడి సబ్ కలెక్టరు కార్యాలయంవద్ద పోలీసులు అరెస్టు చేశారు.

అదు సూత్రాల పథకం ప్రతులను పక్కాగ్రహాలు తగలబెట్టారు

నెల్లూరులో శ్రీ కొండయ్య ప్రభృతుల అరెస్టు

నెల్లూరు, జనవరి 2 — షడ్సూత్ర పథకానికి వ్యతిరేకంగా స్వతంత్ర, జనసంఘ, జై ఆంధ్ర ప్రముఖ నాయకత్వాన ఇక్కడి కలెక్టర్ కార్యాలయంవద్ద నేడు జరిగిన ఆందోళన సందర్భంగా శ్రీ జి. సి. కొండయ్య, శ్రీ సోమిరెడ్డి రాజగోపాలరెడ్డి, శ్రీ ధనేకుల నరసింహం, మహ్మద్ ఇస్మాయిల్, వసంత మాధవరావు, పి. నారాయణస్వామి, ఎం. ఏపకాయయ్య, నాగిరెడ్డి, శ్రీమతి పైడా సుశీలమ్మ, ఎం. పవియారిదీటి. త్రివు, సుబ్బమ్మలను పోలీసులు అరెస్టు చేశారు.

శ్రీ జి. సి. కొండయ్య కలెక్టర్ కార్యాలయం ఎదుట షడ్సూత్ర పథకాన్ని ఖండిస్తూ ప్రేక్షకుల ఎదుట చించి వేశారు.

మృతవీరులకు శ్రద్ధాంజలి

శ్రీ కల్వకూరి వెంకటరెడ్డి, జై ఆంధ్ర ప్రముఖ నాయకులు, కార్యకర్తలు ఉదయం వుగా జై ఆంధ్ర మృతవీరుల స్మారక చిహ్నంవద్దకు వెళ్ళి, కొద్ది నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి పటించారు. స్మృతి చిహ్నంపై పూలమాలలు వుంచారు అంతా సర్దార్జీలు ఫలించారు

నేడు విద్యార్థులు తరగతులకు హాజరు కాలేదు.

తూర్పు కొలంబియాలో ఒక వంతెన కూలిన సందర్భంలో అయిదుగురు మరణించగా 20 మందికి గాయాలు అయినవి.

ఇజ్రాయెల్‌లో తీవ్ర రాజకీయ సంక్షోభం

ఎన్నికలలో తమ పార్టీ బలం తగ్గినందున మిశ్రమ ప్రభుత్వస్థాపనకు గోల్డామీర్ విముఖత

కొత్త మంత్రివర్గం ఏర్పడేవరకు జినీవా సభ ప్రతినిధివర్గానికి ఆదేశాలు పంపరాదని తాత్కాలిక ప్రభుత్వ నిర్ణయం

టెల్‌అవీవ్, జనవరి 2 — ఇజ్రాయెల్ జనరల్ ఎన్నికలలో ప్రధాని గోల్డామీర్ కీలకమైన ఎన్నికల విజయం సాధించినట్టు కన్పిస్తున్నది ఈ విజయంవల్ల, ఆమె నాయకత్వంలో అరబ్ దేశాలతో సామరస్యానికై చర్చలు నాగిస్తున్న మిశ్రమ ప్రభుత్వానికి సంప్రతింపులు జరిపే అవకాశం లభించేటట్లు కన్పిస్తున్నది.

అయితే, ఆమె రాజకీయపక్షమైన లేబర్ పార్టీ పెద్ద పార్టీగా గెలుపొందినా చాలా స్వల్ప కోల్పోవడంతో లేబరేతర పార్టీ సాధించింది ఘనవిజయం అనడానికి అవకాశం లేదు.

నాయకత్వానికి గోల్డామీర్ వైముఖ్యం

జెరూసలెం, జనవరి 2 — నూతన ప్రభుత్వాన్ని నెలకొల్పే బాధ్యతను స్వీకరించబోనని ప్రధాని గోల్డామీర్ తన సహచరులకు చెప్పినట్టు నిన్న రాత్రి ఇక్కడి విశ్వసనీయ వర్గాలు తెలియజేశాయి.

ఇజ్రాయెల్ నెస్సెట్ (పార్లమెంటు)లో 120 సీట్లు వున్నాయి. లేబర్ పార్టీకి ఎన్నికరాజకీయాలలో ఒక్కటి ఏర్పడినాయి లకు పూర్వం 56 స్థానాలు వున్నాయి అయితే ఈ ఎన్నికలలో 51 సీట్లు మాత్రమే వచ్చాయి.

అక్టోబరు యుద్ధం పరిణామాలపై అరబ్ దేశాలకు "రాయితీలు" కల్పించే అవకాశం గురించి అభిప్రాయభేదాల ఫలితంగా నూతన మిశ్రమ ప్రభుత్వాన్ని నెలకొల్పడం కష్టమని పరిశీలకులు భావిస్తున్నారు.

మంత్రివర్గం సంప్రతింపులు

మిశ్రమ ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్న లేబర్ పార్టీకి జనరల్ ఎన్నికలలో దాదాపుగా బలం తగ్గిపోగా ప్రధాని గోల్డామీర్ తాత్కాలిక మంత్రివర్గాన్ని సమావేశపర్చారు. లేబర్ పార్టీ ఓటమి నూతనలు జినీవాసభకు దౌత్యతీయులవు.

జినీవా సమావేశంలో పైశికదళాల ఉపసంహరణ సమస్యపై సంప్రతింపులు జరిపే తమ సైనిక ప్రతినిధివర్గానికి కొత్త ఆదేశాలు ఇవ్వడాన్ని మిశ్రమ ప్రభుత్వం ఏర్పడేవరకు వాయిదా వేయాలని ఇజ్రాయెల్ అంతర్గత మంత్రివర్గం నిర్ణయించింది దీంతో ఎన్నికల అనంతరం దేశ

సహకారశాఖలో లంచగొండి అధికారులపై తీవ్ర చర్యలు

మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 2 — సహకార శాఖలో లంచగొండి చర్యలలో వారానే అధికార, ఆనదికారులపై దృఢమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర సహకార శాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు నేడు హెచ్చరించారు.

శ్రీ రావు పత్రికలవారితో మాట్లాడుతూ సహకార సంస్థలలో లంచగొండితనం, అధికార దుర్వినియోగం వంటి చర్యలలో పాల్గొనే వారిని గురించి పరిశీలించే నిమిత్తం ఆడిట్ రికవరీ స్థాయిలో ప్రత్యేక అధికారిని నియమిస్తున్నట్టు తెలిపారు. సహకార రంగంలో అవినీతి నిర్మూలనకు పూర్తి కృషి జరుగుతుందని అన్నారు.

రాష్ట్రమంతటా బలహీనవర్గాలు సహకార సంస్థలు నిర్వహించుకునేందుకు ప్రభుత్వం సహకరిస్తుందని శ్రీ సుబ్బారావు చెప్పారు

ఈ నెల మధ్యలో మొత్తం జిల్లా సహకార శాఖాధికారులు, సహకార రంగంతో సంబంధంవున్న ఇతరుల సమావేశం జరుగుతుందని ఆయన తెలిపారు.

పాకిస్తాన్‌తో సంబంధాలు ఇండియా ప్రతిపాదన

న్యూఢిల్లీ, జనవరి 2 - సిమ్లా ఒప్పందం మూడవ వేళలో చేసిన నూతన మేరకు రెండు దేశాల మధ్య సాధారణ సంబంధాలు నెలకొల్పుకొనేవిషయమై చర్చలకు ప్రతినిధి వర్గాలను మార్పిడి చేసుకొనాలని ఇండియా రెండవసారి పాకిస్తాన్‌కు ప్రతిపాదించినట్టు విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు.

1971 డిసెంబర్ 31 వ తేదీన పాకిస్తాన్ ప్రభుత్వానికి పంపిన నోట్‌లో ఈ ప్రతిపాదన చేశారు. గత జనవరిలో మొదటి సారిగా ఇండియా ఈ ప్రతిపాదన చేసింది.

దీనికి పాకిస్తాన్ ప్రధాని భుట్టో నుంచి సమాధానంకోసం నిరీక్షిస్తున్నట్టు ఆయన చెప్పారు.

పాకిస్తాన్ నుంచి సమాధానం అందిన తర్వాత ప్రతినిధివర్గాల స్వరూప స్వభావాల గురించి పరిశీలించనున్నట్టు తెలుస్తున్నది.

నాగపూర్‌లో ప్రధాని బహిరంగసభలో అల్లరి

ప్రారంభించిన 17 నిమిషాలలోనే ముగింపు

నాగపూర్, జనవరి 2 — ఇక్కడ కస్తూర్ చంద్ పార్కువద్ద నేటి మధ్యాహ్నం జరిగిన పెద్ద బహిరంగ సభలో ప్రధాని శ్రీమతి గాంధి ప్రసంగిస్తూ వుండగా, అల్లరి జరగడంతో పదిహేను నిమిషాలలోనే సభను అర్ధంతరంగా నిలిపివేయవలసి వచ్చింది. ఆ సభలో ప్రధాని సుమారు 90 నిమిషాల పేపు ప్రసంగించవలసి వుంది.

సభాస్థలి నుంచి ప్రధానిని పోలీసు కాపలాతో తీసుకెళ్ళారు.

ఆహార సమస్య, ఆర్థిక పరిస్థితి పెట్రోలు సంక్షోభం గురించి ప్రధాని శ్రీమతి గాంధి ప్రసంగిస్తూ వుండగా ఈ అల్లరి ప్రారంభమయ్యాయి.

సభకు సుమారు మూడు లక్షలమంది ప్రజలు హాజరయ్యారు. ప్రేక్షకులలో ఒక వర్గం విరామం లేకుండా చప్పుళ్ళు కొట్టడం, వేదికమీదకు చెప్పులు, బూట్లు విసరడం ద్వారా సభను భగ్నం చేశారు.

సమకాలీన ప్రారంభమైన ఈ అల్లరి త్వరలోనే సభ అన్నివైపులకు వ్యాపించింది. అన్నివైపులనుంచి వేదికపైకి చెప్పులు విసరడం ప్రారంభించారు. ఆ గందరగోళంలో ప్రధాని ప్రసంగం ఏమీ వినిపించలేదు.

ప్రశాంతంగా వుండవలసిందిని ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్, నాగపూర్ నగర కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ లోలాసింగ్ నాయక్ తదితరులు విజ్ఞప్తి చేశారు. కాని, ఫలితం లేకపోగా, ప్రజలు ముందుకు తోసుకురావడం ప్రారంభించారు. అంతట ప్రధాని తమ ప్రసంగాన్ని హఠాత్తుగా నిలిపివేశారు. పోలీసులు వెంటనే ఆమెను కారులో అక్కడ నుంచి తీసుకెళ్ళారు.

సభనుంచి ప్రధాని వెళ్ళిపోయిన వెంటనే సభలో గందరగోళం ప్రారంభమై ప్రజలు చెల్లాచెదురుగా వారిపోవడం ప్రారంభించారు. ఎవరైనా గాయపడింది లేనది వెంటనే తెలియలేదు.

గత దిగ్భటంలో నాగపూర్‌లో ఇంత పెద్ద సభ జరగలేదు.

గత సంవత్సరంలో తీవ్ర దుర్భిక్షాన్ని ధైర్యంతో ఎదుర్కొని, రాష్ట్రంలోని ఇతర సమస్యల పరిష్కారానికి పాటుపడుతూ ముందుకు పోతున్నందుకు మహారాష్ట్రీ ప్రజలను అభినందిస్తూ, శ్రీమతి గాంధి తమ ప్రసంగం ప్రారంభించారు.

పేదాన్ని పరిష్కరించి, సౌభాగ్యవంతం చేయడానికి నూతన మార్గాలను అనుగుణ పరచినందుకు ఆమె యువజనులను, మేధావులను అభినందించారు.

ఆహార సమస్య మహారాష్ట్రకు మాత్రమే పరిమితమైన తిదని, మరి కొన్ని రాష్ట్రాలు కూడా ఈ పరిస్థితి ఎదుర్కొన్నాయని, అయినప్పటికీ, మిగులు ప్రాంతాలలో లభ్యమయ్యే ఆహార ధాన్యాలన్నింటిని సేకరించి, అవసరమైన ప్రాంతాలకు పంపించడానికి ప్రభుత్వం అన్ని విధాలా ప్రయత్నం చేసిందని ప్రధాని చెప్పారు

వని వద్ద కాల్పులలో ఆర్గురు మరణం

ఎట్‌మల్ జిల్లాలోని వనివద్ద అటవీ శాఖకుచెందిన బంగళాను నేడు నిప్పంటించడానికి ప్రయత్నించిన సమూహంపై పోలీసులు కాల్పులు జరిపగా ముగ్గురు చనిపోయినట్టు, మరి అనుడు తీవ్రంగా గాయపడినట్టు ఇక్కడ పోలీసు కేంద్ర కార్యాలయానికి అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది. పూర్తి వివరాలు అందలేదు.

పెంగ్లర్ బొంబాయిలోని తర్నీరోడ్డువద్ద అంతకుముందు రాష్ట్ర దుష్పుతుండగా అరెస్టు చేసిన యువకుని విడిపించుకోడానికి తనపై రాళ్ళు రువ్వుతున్న సమూహంపై ఒక పోలీస్ స్పెకరీ కూడా కాల్పులు జరిపాడు

ఆ కాల్పులలో ఎవరూ గాయపడలేదు. అయితే రాళ్ళ దెబ్బలవల్ల ఒక హెడ్‌కానిస్టేబుల్ గాయపడ్డాడు.

మహారాష్ట్రీ బంద్ సందర్భంగా ఈ సంఘటనలు జరిగాయి.

ఇండిపెండెంట్ శాసనసభ్యుడు శ్రీ డి. ఎస్. సంజేకరీను పోలీసులు డిటెయిన్ చేయడంతో పనివద్ద ఈ అల్లరి జరిగినట్టు ఆ సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది. రోజ్లా రవాణా సంస్థ బస్సులకు ఆగ్రహంకలిగి నుండగా ఆయనను పోలీసులు డిటెయిన్ చేశారు.

గాయపడిన వారినందరిని ఆస్పత్రిలో చేర్చారు. గాయపడినవారిలో ఇద్దరి పరిస్థితి ప్రమాదకరంగా వుంది.

షోలాపూర్‌లో సంపూర్ణ హర్తాళ్

పూనా, జనవరి 2 — షోలాపూర్ నగరంలో నేడు శాంతియుతంగా దాదాపు పూర్తి బంద్ జరిగినట్టు ఇక్కడకు అందిన వార్తలను బట్టి తెలుస్తున్నది

వ్యాపార సంస్థలు, హోటళ్ళు, సినిమా హాలులు, కూరగాయల మార్కెట్లు, పాఠశాలలు, కళాశాలలు పూర్తిగా మూసివేశారు.

అయితే, బి. ఎస్. టి. యు. సి.కి పట్టుకుబడి కలిగిన పరిశ్రమలు మాత్రం మామూలుగా నడిచాయి.

నిజాంసాగర్‌కు 3 కోట్ల ఖర్చుతో రీమోడలింగ్

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

విశాఖపట్నం, జనవరి 2 — నిజాంసాగర్ ప్రాజెక్టుపు రీమోడల్ చేపేందుకు వచ్చే రెండు సంవత్సరాలలో మూడు కోట్ల రూపాయలు వెచ్చించదలచినట్టు ఇక్కడికి 45 కిలోమీటర్ల దూరంలోవున్న వర్ని గ్రామంలో జరిగిన బహిరంగసభలో ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రకటించారు.

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఎలావున్నా, ఈ ప్రాజెక్టును కాపాడి రైతులను కాపాడడం జరుగుతుందని ఆయన స్పష్టంచేశారు.

ప్రస్తుతం నిజాంసాగర్‌లో 11.5 శత కోటి ఘనపుటడుగుల నీరు మాత్రమేవుంది. రీమోడల్ చేయడంవల్ల 17.5 శత కోటి ఘనపుటడుగులకు నీరు పెరుగుతుంది.

కాపన సభ్యులు శ్రీ ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఈ ప్రాంతం రైతులపై విధించిన పెనాల్టీ (35 నుంచి 40 లక్షల వరకు) ఈ కరవు సమయంలో న్యాయం కాదన్నారు.

నిజాం షుగర్ ఫ్యాక్టరీ మూతపడకుండా చూడవలసిన దాన్యతకూడా వుంది. ఈ ఫ్యాక్టరీ సక్రమంగా పనిచేస్తే వచ్చే ఆదాయంతో ప్రాజెక్టుకు ఖర్చుపెట్టిన డబ్బు వసూలు చేసుకొనవచ్చునని ఆయన అన్నారు.

బోధన్‌లోకి షుగర్ ఫ్యాక్టరీ అవరణలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, ప్రభుత్వ అదినంలోవున్న కర్మాగారాలలో మేనేజింగ్ డైరెక్టర్లుగా, మేనేజిమెంట్‌తో గుర్తింపబడిన కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం ఇచ్చే విషయం పరిశీలింపగలనని ఆయన చెప్పారు.

"ప్రయోగాత్మకంగా ఒకటి, రెండు కర్మాగారాలలో ఈ ప్రాతినిధ్యం కల్పిస్తాను. కార్మికులకు ఇలాంటి ఒడుపు బాధ్యతలు ఇచ్చినప్పుడే వారు సమ్మెలు, తదితర కోరికలు కోరేందుకు వెనుకాముందు ఆలోచిస్తారని" శ్రీ వెంగళరావు అన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో, ముఖ్యంగా ఎల్లారెడ్డి తాలూకాలో గ్రామీణ విద్యుదీకరణకు, ట్యూబ్ వెల్ పథకాలను అమలు జరిపేందుకు కేంద్రంతో సంప్రతింపులు జరిగా

(మిగతా 2 వ పేజీలో)

సంక్రాంతి పండుగకు
"కోప్ ఫాబ్రిక్స్" శుభాకాంక్షలు
చేనేత వస్త్రాల చిల్లర అమ్మకంపై ప్రభుత్వము వారి
10% ప్రత్యేక రిబేటు
ది. 4-1-1974 నుంచి 13-1-1974 వరకు
(6-1-1974 మినహా) 9 రోజులు మాత్రమే.
"కోప్ ఫాబ్రిక్స్" నూతన వస్త్రాలు ధరించి సంక్రాంతి పండుగ ఆనందంగా గడపండి.
ఆంధ్రప్రదేశ్ అంతటా మరియు ఇతర పట్టణములలోను గల 156 బ్రాంచీలలోనూ, అన్ని ప్రాథమిక చేనేత సహకార సంఘాల డిపోలలోను ఈ రిబేటు ఇవ్వబడును.
వి. సూర్యం, బిజినెస్ మేనేజరు.
ఆంధ్ర చేనేత సహకార సంఘం లిమిటెడ్, విజయవాడ.

గ్రామ : 'MILLERS' ఫోను : నెం. 75458
కృష్ణా జిల్లా రైస్ & ఆయిల్ మిల్లర్స్ అసోసియేషన్ (రిజిస్టర్డు)
గాంధీనగరం — విజయవాడ—3
విజ్ఞప్తి
మన సంఘముయొక్క రూల్సు & రెగ్యులేషన్స్ మార్చబడినవి. సదరు మార్పు చేయబడిన రూల్సు ప్రకారం క్రొత్త సభ్యులను చేర్చుకొనుటకు అవకాశము కల్పించబడినది. కావున కృష్ణాజిల్లాలో ఫుడ్ గ్రెయిన్ లైసెన్సును పొంది రైస్ మరియు రైస్ & ఆయిల్ మిల్లుల వ్యాపారము చేయుచున్నవారు ఈ సంఘములో సభ్యులుగా ది. 20-1-74 వ తేదీ లోగా ప్రవేశ రుసుము, సాలు సరిచందా చెల్లించి చేరవచ్చును. అట్లు పై గడువు లోపల చేరనిచో ఎలక్షన్స్‌లో పాల్గొనుటకు వీలు వుండదు. కావున వెంటనే సభ్యులుగా చేరగలందులకు కోరుచున్నాము.
ఇట్లు,
తుమ్మల రామబ్రహ్మం,
కార్యదర్శి.
ది. 1-1-1974.

1974 జనవరి 3 గురువారం	1974 జనవరి 4 శుక్రవారం
శ్రీప్రమాదీత నామ సంవత్సర పుష్య శుద్ధ దశమి. తె॥ 4-42 అర్వా. సా॥5-40 వర్జ్యం: మ॥ 1-42 నుంచి సా॥ 3-05 వరకు	శ్రీప్రమాదీత నామ సంవత్సర పుష్య శుద్ధ ఏకాదశి. రా॥ 9-18 భరణి సా॥ 5-04 వర్జ్యం: తె॥ 4-34 నుంచి 6-06 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

మార్పులేని వైఖరి

పాకిస్తాన్ గుర్తించనిదే బంగ్లాదేశ్‌కు ప్రపంచంలో గౌరవం లభించదా? సముచిత స్థానం లభించదా?

లభించబోదనే ప్రధాని భుట్టో అభిప్రాయపడుతున్నారు. మొత్తం ప్రపంచం బంగ్లాదేశ్‌ను గుర్తించినా, పాకిస్తాన్ గుర్తించనంతవరకు బంగ్లాకు తగు గౌరవం, సముచిత స్థానం లభించబోవట. ఇది వెనుకటికొక వృద్ధురాలు తాను, తన కోడి, తన కుంపటి లేనిదే లోకం నడవదని భ్రమపడడంవలె వున్నది.

ఇందుకు ఉదాహరణగా ప్రధాని భుట్టో బంగ్లాదేశ్‌కు ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వం లభించకపోవడాన్ని పేర్కొంటున్నారు. అయితే, ఆయన ఒక విషయం మరచిపోతున్నారు. సమితిలో బంగ్లాదేశ్‌కు సభ్యత్వం లభించకపోవడానికి ఏకైక కారణం చైనా వీటో. అంతేతప్ప బంగ్లాదేశ్ పట్ల ప్రపంచంలో గౌరవం లోపించడం కాదు. చైనా వీటో చేయకపోతే పాకిస్తాన్ ఎంత వ్యతిరేకించినా బంగ్లాదేశ్‌కు సమితిలో సభ్యత్వం లభించి వుండేది.

చైనాకు సమితిలో ఇరవయ్యేళ్లకుపైగా సభ్యత్వం లేదు. ఇంతమాత్రాన ప్రపంచంలో చైనా ప్రతిపత్తికి వచ్చిన లోటు లేదు. చైనాకు సభ్యత్వం లేకపోవడంవల్ల నష్టపడింది సమితికాని, చైనా కాదు. ఇదే బంగ్లాదేశ్‌కు సయితం వర్తిస్తుంది.

బంగ్లాదేశ్‌ను గుర్తించడానికి పాక్ ప్రధాని పెడుతున్న షరతు 195 మంది యుద్ధ నేరస్తుల విడుదల. ఇది ఢిల్లీ ఒడంబడికకు విరుద్ధమైన షరతు. పాకిస్తాన్, బంగ్లా పౌరుల తరలింపు తర్వాత, యుద్ధఖయిదీల విడుదల తర్వాత మూడు దేశాల ప్రభుత్వాలు కలిసి 195 మంది యుద్ధ నేరస్తుల సమస్యను చర్చించాలని, ఆ చర్చలలో బంగ్లాదేశ్ స్వతంత్ర దేశంగా పాల్గొంటుందని ఢిల్లీ ఒడంబడిక నిర్దేశించింది. దీని అర్థం ఆ చర్చలకు ముందు బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ గుర్తించాలనే. ఇప్పుడు దీన్ని తారుమారుచేసి, ముందుగా యుద్ధ నేరస్తుల విడుదల జరగాలని పేచీ పెట్టడం మాట విలకడ లేని ప్రధాని భుట్టోకే చెల్లింది.

పాకిస్తాన్ గుర్తించకపోయినా బంగ్లాదేశ్ స్వతంత్ర రాజ్యంగా కొనసాగుతుంది. పాకిస్తాన్ గుర్తింపును బంగ్లాదేశ్ కోరడం, ఇండియా దాన్ని సమర్థించడం ఈ విషయమై అనుమానం వుండి కాదు. భారతఉపఖండంలో ఉద్రిక్తతలు తగ్గి, సాధారణ పరిస్థితులు సాధ్యమైనంత త్వరలో ఏర్పడాలని ఇండియా, బంగ్లాదేశ్‌లు కోరుతున్నాయి. ఇందుకు ప్రధమావసరం బంగ్లాదేశ్ స్వాతంత్ర్యాన్ని పాకిస్తాన్ గుర్తించడం అది జరగనంతవరకు ఉపఖండంలో ఉద్రిక్త పరిస్థితి తొలగదు, తక్కిన వివాదాలైనా తొలగవు.

ఇండియా, పాకిస్తాన్‌లకు సంబంధించినంతవరకు సాధారణ సంబంధాలు ఏర్పడాలని తాము కోరుతున్నట్టు, యుద్ధ ఖయిదీల తరలింపు పూర్తికాగానే ఈ విషయమై చర్చలకు తాము సిద్ధంగా వున్నట్టు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి మొన్నటి పత్రికా గోష్ఠిలో విశదం చేశారు. వాణిజ్యం, రాకపోకలు మొదలైనవాటి పునరుద్ధరణకై రెండు దేశాలమధ్య దౌత్య సంబంధాలు తిరిగి ఏర్పడేవరకు ఆగనక్కర లేదని ఆమె చెప్పారు. అయితే, పాకిస్తాన్‌నుంచి ఈ విషయంలో ఎట్టి సమాధానం రాకపోవడంవల్ల సాధారణ సంబంధాల పునరుద్ధరణపట్ల పాక్ పాలకులకు శ్రద్ధాసక్తులు లేవనే అనుకోవలసి వస్తున్నది. ఉద్రిక్తత నిరవధికంగా కొనసాగడంవల్ల మొత్తం ఉపఖండమే నష్టపడుతుంది. దీనివల్ల తాము ఏమి సాధించదలచుకున్నారో ప్రధాని భుట్టోకే తెలియాలి.

ఇండియాలో రష్యా కొత్త రాయబారి నియామకం

న్యూఢిల్లీ జనవరి 2 — ఇండియాలో రష్యా కొత్త రాయబారిగా విక్టర్ ఫెదొరొవిచ్ హాల్ట్సొవిచ్‌ను నియమించారు.

కడచిన సంవత్సరం జూన్, జులైలలో పెగొవ్ మాస్కో వెళ్లిపోయారు. అప్పుడు ఆయనను విదేశాంగ ఉప మంత్రిగా నియమించారు. పెగొవ్ అనంతరం హాల్ట్సొవిచ్ రాయబారిగా వచ్చారు.

ఎగుమతి వ్యాపారంలో ఇండియా కొత్త వ్యూహం

పెట్రోలియం దిగుమతి వ్యయం పెరుగుదల, దృష్ట్యా మంత్రి శ్రీ ఛటోపాధ్యాయ వివరణ

న్యూఢిల్లీ, జనవరి 2— పెట్రోలియం సంక్షోభం ఫలితంగా దిగుమతుల వ్యయానికి తట్టుకొనే నిమిత్తం కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి ప్రొఫెసర్ చటోపాధ్యాయ నేడు ఎగుమతుల విషయంలో నూతన వ్యూహాన్ని ప్రతిపాదించారు.

వాణిజ్య వ్యవహారాలలో సలహాసంఘాలు సమావేశానికి అధ్యక్షతవహిస్తూ కొత్త ప్రతిపాదన చేశారు.

ఎగుమతులను పెంచడానికి, పెట్రోలియం ఉత్పత్తి చేసే దేశాలకు మన ఉత్పత్తులను ఎగుమతి చేయడంలో నూతన వ్యూహానికి దోహదంచేసే కొత్త పథకాల విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ఆయన ప్రకటించారు.

ప్రభుత్వ పరిశీలనలోగల శుల్కములను వివరిస్తూ, చేయాకు, సుగంధ ద్రవ్యాలు, యంత్రాలు, రసాయన పరికరాలు, ఇనుము, ఉక్కు, సిమెంట్ మున్నగువాటిని పెట్రోలియం ఉత్పత్తిచేసే దేశాలకు ఇతోధికంగా ఎగుమతిచేయడంతోపాటు ఉమ్మడిగా పరిశ్రమలను నెలకొల్పే ప్రతిపాదనలు కూడా పరిశీలనలో కలవని కేంద్ర మంత్రి వివరించారు

ప్రభుత్వం ప్రతిపాదనను వివరిస్తూ, కొదీ ఆరేబియాకు సిమెంట్, ఉక్కు, కర్మాగారాల విషయంలోను, కువైట్‌కు పైపు, కాకైలాల ఉత్పత్తిలో ఇండియా తోడ్పడగలదని ప్రొఫెసర్ చటోపాధ్యాయ అన్నారు

ప్రదేశ్ కాంగ్రెసు అడ్‌హాక్ కమిటీ

45 మంది సభ్యులతో ఏర్పాటు

న్యూఢిల్లీ, జనవరి 2 — శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ అధ్యక్షుడుగా 45 మంది సభ్యులతో ప్రదేశ్ కాంగ్రెసు అడ్‌హాక్ కమిటీని ఏర్పాటుచేస్తూ కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ ఎస్. డి. శర్మ చేసిన ప్రకటనను 'ఆంధ్రజ్యోతి' అందినంత వరకు నిన్ననే ప్రచురించింది.

(మరికొన్ని వివరాలు ఈదిగువ పొందుపరుస్తున్నాము— ఎడిటర్)

ఈ అడ్‌హాక్ కమిటీలో ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు మినహా రాష్ట్ర మంత్రులు ఎవరూలేరు

ఈ కమిటీలో శ్రీ బ్రహ్మానందరెడ్డి పేరులేదు. శ్రీ పి.వి. నరసింహారావు ఆయన అనుయాయులకు కొద్ది మందికి స్థానం లభించింది.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు. కేంద్ర కార్మిక మంత్రి శ్రీకె. వి రమణారెడ్డి. డిప్యూటీ మంత్రి శ్రీజి. వెంకటస్వామి కూడా కమిటీలో సభ్యులుగా వున్నారు

కమిటీలో ఇతర సభ్యులు: శ్రీయుతులు పి. జి. రాజు ఎస్. బి. పి. పట్టాభి రామారావు. బి ఎస్. మూర్తి. కె ఎల్. ఎస్. ప్రసాద్. ఎం. నాగేశ్వరరావు. ఎం. ఎం. హషీమ్. వి. బి రాజు. ఎ. ఆర్ కృష్ణ కోట పున్నయ్య పి. వెంకట సుబ్బయ్య జార్జిరెడ్డి. ఎం ఆనందం. శ్రీమతి రాధాబాయి ఆనందరావు (అంతా ఎం. పి లు). శ్రీ మూర్తి రాజు. శ్రీమతి అనసూయాదేవి. శ్రీయుతులు శేషన్న. రామచంద్ర కళ్యాణి. రహమాన్ అలీ కొండా లక్ష్మణ్ బాపూజీ. పి. యాదవ్. శ్రీమతి టి కాంతాబాయి. శ్రీమతి నిరోజినీ ఆనందరావు శ్రీ ఎస్. వెంకటసుబ్బయ్య. వి శివమణి (అంతా ఎం. ఎల్. ఎ లు) శ్రీ ప్రభాకరరెడ్డి. శ్రీ తిరువ తిరావు. శ్రీ అహ్మద్ ముల్లా. శ్రీ భద్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి. (అంతా ఎం ఎల్ సి.లు) డాక్టర్ డీన్. శ్రీ విజయలక్ష్మీరెడ్డి శ్రీ పాపారావు

యువజన మహిళా విభాగాల కన్వీనర్లు ప్రత్యేక ఆహ్వానితులుగా వుంటారు.

శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ సీనియర్ కాంగ్రెసువాది. ప్రముఖ స్వాతంత్ర్య యోధుడు. పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరుకు చెందినవారు. సమైక్యతావాది.

అడ్‌హాక్ కమిటీ ప్రకటిస్తూ, శ్రీ నరసింహారావు. శ్రీ బ్రహ్మానందరెడ్డితో సహా రాష్ట్ర కాంగ్రెసు నాయకత్వంలోని అన్ని తరగతులవారికి శ్రీ వెంకట నారాయణ ఆమోదయోగ్యుడని డాక్టర్ శర్మ తెలియజేశారు.

యువకులకు, వెనుకబడిన తరగతులకు, మహిళలకు, అల్ప సంఖ్యాకులకు, భాషా మైనారిటీలకోసమే అందరికి తగిన ప్రాతినిధ్యం వుండేటట్టుగాను, అన్ని జిల్లాలకు, స్వాతంత్ర్య యోధులకు ప్రాతినిధ్యం వుండేటట్టు అడ్‌హాక్ కమిటీ ఏర్పాటుచేయడం జరిగిందని కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ శర్మ విలేకరులకు తెలియజేశారు

ఐదవ తేదీన సాలార్‌జంగ్ మ్యూజియం మూసివేత

హైదరాబాద్, జనవరి 2 — బక్రీద్ పండుగ సందర్భంగా హైదరాబాద్‌లోని సాలార్‌జంగ్ మ్యూజియం జనవరి ఐదవ తేదిన మూసివేసి వుంటుంది

నిజాంసాగర్ ప్రాజెక్టు

(1 వ పేజీ తరువాయి)

మని విద్యుత్శక్తి శాఖ మంత్రి శ్రీ రాకా రామ్ ప్రకటించారు.

ఎరువుల కొరత విషయంలో పదుపుదు రైతులు, కొనసభ్యులు వెలిబుచ్చిన ఆందోళనను ఎత్తి సమావేశంలోను ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రస్తావిస్తూ. ఈ ఎరువుల కొరత మూడు, నాలుగు సంవత్సరాల వరకు ఎలాగూ వుంటుందని, రైతులు అనుసరించాలనుకున్న పూర్వపద్ధతులకు పూర్వపద్ధతులను ఉపయోగిస్తే. పేడ మొదలగు ఎరువులు ఉపయోగిస్తే బాగుంటుందనిఅన్నారు.

ఈ ఎరువుల కొరత మన రాష్ట్రానికే గాక, మన దేశానికి సైతం ఎంతో వున్నదని ఆయన అన్నారు.

ఎరువులను అక్రమంగా చీకటి బజారులో అమ్మకుండా చూస్తామని, అవి సక్రమంగా, న్యాయమైన ధరలకు లభించేట్టు చూస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు

మన రాష్ట్రంలో ఎన్నుల బకాయిలు 80 కోట్లు వున్నాయని. వాటిని రాబట్టడానికి ముఖ్యంగా రవిక భూస్వాముల వద్దనుంచి రాబట్టేందుకు అధికారులు బాగా శ్రద్ధచూపాలని ఆయన అన్నారు.

ఇంకా ఈ సభలో కొనసభ్యులు శ్రీ ఎం. నారాయణరెడ్డి శ్రీమతి జె ఈశ్వరీబాయి. పార్లమెంట సభ్యులు శ్రీ రాంగోపాలరెడ్డి కూడా ప్రసంగించారు.

20 వేల ఏళ్ళనాటి జంతువుల కళేబరాలు

న్యూఢిల్లి జనవరి 2— బంకురా జిల్లాలో ఈనాడు పైదా నంగావుంది. కొండలు, అడవులు, నదులు. వన్యమృగాలులేని ప్రదేశంలో దూగర్భ శాస్త్రవారు త్రవ్వకాలు జరపగా 20 వేల సంవత్సరాలక్రితం అక్కడ క్రూరమృగాలు వుండేవన డానికి నిదర్శనాలు కనుపించినవి.

ఏనుగు. సింహం, సింగం, భారసింగా లోదేలు. అడవి గుర్రాలు వంటి జంతువుల కళేబరాలు ఈ ప్రాంతంలో దొరికినవి

ఇక్కడ పృథకళేబరం దొరికిన ఏనుగువంటి ఎనుగులు ఈనాడు ఇండియాలో లేవు ఆఫ్రికాలోని కొన్ని ఏనుగుల లక్షణాలను ఇవి పోలివున్నవి.

ఎదురుమొండి హత్య కేసు కొట్టివేత

ముద్దాయిల విడుదలకు కృష్ణాజిల్లా సెషన్స్ జడ్జి ఉత్తర్వు

బందరు, జనవరి 1— దివి తాలూకా ఎదురుమొండిలో ముగురి హత్య కేసులో ముద్దాయిలైన 11 మందిని విడుదలచేస్తూ కృష్ణా జిల్లా సెషన్స్ జడ్జి శ్రీ మహబూబ్ ఇల్లాహిఖాన్ నిన్న తీర్పు చెప్పారు.

బర్మా పేరు మార్పు

రంగూన్, జనవరి 2— బర్మాలో నిన్నటినుంచి కొత్త రాజ్యాంగం అమలులోకి వచ్చింది.

ఈ రాజ్యాంగం కింద బర్మాను 'సోషలిస్ట్ రిపబ్లిక్ ఆఫ్ ది యూనియన్ ఆఫ్ బర్మా'అని పిలుస్తారు అని టాస్ పేర్కొన్నది

రిపబ్లిక్ రెండంలో పాల్గొన్నవారిలో 86 శాతానికి మించి కొత్త రాజ్యాంగానికి అనుకూలంగా ఓటుచేసినట్టు కూడా "టాస్" ప్రకటించింది.

లోకో సిబ్బందిచే కొత్తగా ఆందోళన

శ్రీ రత్నసభాపతి హెచ్చరిక

న్యూఢిల్లి, జనవరి 2—తమ ఆసోసియేషన్‌తో కుదిరిన ఒప్పందాన్ని అచ్చితంగా అమలుపరచనివిషయంలో తిరిగి లోకో సిబ్బంది కొత్తగా ఆందోళన ప్రారంభించడగలమని అఖిలభారత లోకో రన్నింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ రత్నసభాపతి రైల్వే అధికారులను హెచ్చరించారు.

లోకో సిబ్బంది న్యాయసమ్మతమైన కోర్కెలను రైల్వే శాఖ అమోదించడం లేదని ఆయన పత్రికా విలేకరుల సమావేశంలో ఆరోపించారు.

కాలపేటిక వెలికి తీయడానికి ప్రయత్నాలు

ప్రతిపక్షాలచే కమిటీ ఏర్పాటు

న్యూఢిల్లి, జనవరి 1— ఎర్రకోట సమీపంలో గత ఎడాది ఆగస్టు నెలలో ప్రధాని నిష్క్రమణం చేసిన వివాదగ్రస్తమైన కాలపేటికను వెలికి తీసే నిమిత్తం ప్రతిపక్షాలు జాతీయ కమిటీని ఏర్పరిచినట్టు నేడు సంస్థా కాంగ్రెసు నాయకుడు శ్రీ ఎస్.ఎన్. మిశ్రా ప్రకటించారు

శ్రీ మిశ్రా ఆ కమిటీ కన్వీనర్ కూడా. కమిటీ తొలి సమావేశం ఈ నెల 18న జరుగుతుందని ఆయన అన్నారు.

కాలపేటికలో చరిత్రమరుగ్రక్కిరించితెలియని జేవే సమాచారం వున్నట్టు ఆయన ఆరోపించారు

16 మంది సభ్యులతో ఒరిస్సా కాంగ్రెసు ఎన్నికల సంఘం

న్యూఢిల్లి, జనవరి 1—కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ శంకర్ దయాల్ శర్మ నేడు ఒరిస్సాకు 16 మంది సభ్యులతో ఎన్నికల సంఘాన్ని ప్రకటించారు

ఈ సంఘం రానున్న అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థుల పేర్లు సిఫారసు చేస్తుంది. ఈ కమిటీ ప్రదేశ్ కాంగ్రెసు అడ్‌హాక్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి నందినీ సత్పతి. శ్రీ బ్రిజ్ మోహన్ మొహంతి. శ్రీ బంకాబిహారీదాస్ శ్రీ బి. సి. మొహంతి. శ్రీ బి నాయక్ ఆచార్య. శ్రీ బింకామణిపాణిగ్రహి ప్రభృతులు వున్నారు

రష్యా మెరుపుదాడి భీతితో చైనాలో యుద్ధ సన్నద్ధత

సైనికాధికారవర్గంలో పెద్ద ఎత్తున మార్పులు

హాంకాంగ్, జనవరి 2— సైనికాధికార వర్గంలో పెద్ద ఎత్తున మార్పులు చేసినట్టు చైనా నేడు ప్రకటించింది. సోవియెట్ యూనియన్‌వల్ల విరంతరం సైనికంగా ఆక్రమణత్తితో వున్నట్టు కూడా పునరుద్ఘాటించింది.

నవచైనా వారా సంస్థ ఈ ప్రకటన చేసింది. ఎట్టకేలకు తైవాన్ విమోచన సంభవమవుతున్న ఆశాలవాన్ని వ్యక్తం చేసింది.

"యుద్ధం వస్తే ప్రకృతి వైపరీత్యాలు ఎదుర్కోవలసిన ప్రజలసేవకోసం చేయగలిగినదంతా చేయాలని స్థానిక పార్టీ, ప్రభుత్వం సైనికాధికారులు దృఢనిశ్చయం గైకొన్నారు" అని ఆ వార్తా సంస్థ పేర్కొన్నది.

'లోతుగా టన్నెల్స్ వేయండి. ప్రతి చోట ధాన్యం నిల్వచేయండి. పెత్తందారి సహాయాన్ని ఎన్నడు ఆశించకండి" అన్న మావో సూత్రాన్ని అమలుపరచవలెనని ప్రజలు, సైన్యం దృఢచిత్తులై వున్నట్టు కూడా వార్తాసంస్థ వ్రాసింది

రష్యా మెరుపుదాడి చేస్తే దేశాన్ని రక్షించుకొనడానికిగాను సైనిక వ్యూహాలు చేస్తున్నట్టు చైనా ఇదివరలో బాలసార్లు ప్రకటించింది.

'రాజకీయాలలో విద్యార్థులకు టీచర్లకు జోక్యం తగదు'

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి హితవు

మైసూర్, జనవరి 2—రాజకీయాలకు దూరంగా వుండవలసిందని రాష్ట్రపతి శ్రీ గిరి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు నేడు విజ్ఞప్తిచేశారు

"దేశంలో విద్యకుగల గౌరవ ప్రతిష్ఠలను పెంచాలి ఈ విషయంలో ఉపాధ్యాయులు, విద్యార్థులకు ప్రాయకమైన బాధ్యత వుంది" అని వివరించారు

విద్యాసంస్థలు పవిత్రార్థనకు దేవాలయాలని, వాటివట్ల భక్తిప్రపత్తులతో మెలగవలెనని హితవు చెప్పారు.

రాష్ట్రపతి నే డిక్కడ ఓంకారమల్ సోహోనీ బి ఇడి కాలేజి భవనానికి శంకుస్థాపన చేస్తూ అలా అన్నారు.

తగినంత, సముచితమైన ఉద్యోగావకాశాలు లేని ఫలితంగా యువకులలో, పెరిగిపోతున్న నైరాశ్యాన్ని తాను గమనిస్తున్నట్టు, ఇప్పుడిస్తున్న అల్ప బలం అంగబలంతో ఈ సమస్యను సమర్థంగా పరిష్కరించుకొనవచ్చునని శ్రీ గిరి అన్నారు

దేశంలో దారిద్ర్యం, నిరుద్యోగాలను వ్యవసాయం పరిశ్రమలను బృహత్తరంగా అభివృద్ధి పరచడంద్వారా పరిష్కరించుకొనవచ్చునని రాష్ట్రపతి పేర్కొనాలంచారు

శ్రీ గిరి ఇంకా ఇలా అన్నారు:

ఆర్థిక, సాంఘిక పరివర్తనలు తీసికొనిరావడానికి మన పనరుల సద్వినియోగం కలిగించడంలో ఆదర్శప్రాయులం కాకపోతే ఆర్థిక స్వాతంత్ర్యం లేకుండా మనం పొందించిన రాజకీయ స్వాతంత్ర్యానికి అర్థం పోతుంది.

ఉర్దూను ద్వితీయ అధికార భాష చేయాలని విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 2 — ఉర్దూను ద్వితీయ అధికార భాషగా చేసేందుకు తగ్గ సంబంధమైన రూపం కల్పించవలసిందిగా ఐదు నగరాలకు చెందిన ఇద్దరు లెజిస్లేటర్లు సలావుద్దీన్ ఒవాసీ. సయ్యద్ హసన్‌లు నేడు ముఖ్యమంత్రికి విజ్ఞప్తిచేశారు.)

కాంగ్రెస్ పార్టీ పాలనలో ఆర్థిక అరాజకత్వం

గుంటూరు సభలో శ్రీ అద్వాని విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

గుంటూరు, జనవరి 1— ప్రధాని శ్రీమతి గాంధి పాలనలో ఆర్థిక అరాజకత్వం నెలకొన్నదని, నిత్యావసర వస్తువులకు ఎన్నడులేని కొరత ఏర్పడిందని నేటి రాత్రి ఇక్కడ గాంధి పార్కులో జరిగిన సభలో ప్రసంగిస్తూ భారతీయ జనసంఘ అధ్యక్షులు శ్రీ ఎల్. కె. అద్వాని అతి విశిష్టంగా విమర్శించారు.

ప్రధాని, తదితర నాయకులు చెబుతున్నట్టు గడ్డు స్థితి తొలగిపోలేదని. ఇకముందు ఇంకా తీవ్రం కావన్నదని ఆయన హెచ్చరించారు.

మధ్యంతర ఎన్నికలకు ముందు ప్రధాని ప్రజలకు చేసిన వాగ్దానాలు నెరవేర్చడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆయన విమర్శించారు.

కాలపేటిక సమస్య

కాలపేటిక విషయం ప్రస్తావిస్తూ, ఆ దిశలో శ్రీ రాజగోపాలాచారి, రాజేంద్ర ప్రసాద్, లాల్ బహదూర్ శాస్త్రి, డాక్టర్ అంబేద్కర్‌ల పేర్లుగాని, స్వాతంత్ర్యసమర కాలంలోని తిలక్, భగత్‌సింగ్, బోస్‌ల పేర్లుగాని లేవని ఆయన వివరించారు

అందులో వున్నది నెహ్రూ కుటుంబ చరిత్ర మాత్రమేనని విమర్శిస్తూ, 1947 అనంతర చరిత్రను ఆయన మూడు విధాలుగా పేర్కొన్నారు.

ఆంధ్ర ఉద్యమం విషయం ప్రస్తావించి కాంగ్రెస్ అవకాశ వాదాన్ని ఉద్యమం బహిర్గతం చేసిందన్నారు. తమ పార్టీ ఆంధ్రప్రదేశ్‌లో జరిగే ఎన్నికలలో ఈ సమస్యపై పోటీ చేస్తుందని స్పష్టంచేశారు.

విదేశీయులకు వివిధ రూపాలలో సహాయపడడంలో ఆదర్శప్రాయులం కాకపోతే ఆర్థిక స్వాతంత్ర్యం లేకుండా మనం పొందించిన రాజకీయ స్వాతంత్ర్యానికి అర్థం పోతుంది.

విదేశీ కంపెనీల వ్యవహారాలపై ఆంక్షలు

రిజర్వు బ్యాంకి ప్రకటన

బొంబాయి, జనవరి 2— విదేశీ కంపెనీల విదేశీ జాతీయుల, విదేశాలలో భారతీయుల వాణిజ్య, పారిశ్రామిక, ఎక్స్‌పోర్టు కార్యకలాపాలకు సంబంధించి కొత్త విదేశీ మారకద్రవ్యం క్రమబద్ధం చటంలో వి 28, 29 సెక్షన్ క్రింది చట్టబద్ధమైన విధులను రిజర్వ్ బ్యాంకి విధించింది

28 వ సెక్షన్ ప్రకారం ఇండియా వెలుపల వుండే వారు ఇండియాలో. విదేశీయులు లేదా విదేశీ కంపెనీలు లేదా వాటి బ్రాంచీలు ఎ వ్యక్తిని లేదా కంపెనీని ఇండియాలో ఏజంట్‌గా లేదా సాంకేతిక, యాంత్రిక సలహాదారుగా నియామకాన్ని బ్యాంకి అనుమతిలేకుండా ఆమోదించరాదని పేర్కొన్నాడు.

ఇట్టి కంపెనీలు తమ క్రెడిట్ మార్కులను బ్యాంకి అనుమతిలేకుండా ఇతరులు ఉపయోగించడానికి అనుమతించరాదు అని తెలిపింది

ఈ కొత్త పథకం నేటినుంచి అమలులోకి వస్తుంది.

తమిళనాడు విద్యార్థుల నిర్ణయం

తిరుచిరాపల్లి, జనవరి 2— ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి రాజీనామా చేసే వరకు కాలేజీలకు హాజరు కారాదని. డి ఎం. కె తప్ప, మిగతా అన్ని పక్షాలకు చెందిన సుమారు 100 మంది విద్యార్థి ప్రతినిధులు మొన్న ఇక్కడ నిర్ణయించారు.

ముఖ్యమంత్రి పర్యటించిన ప్రతిప్రాంతంలోను నల్ల జండాలు ప్రదర్శించాలని కూడా వారు నిర్ణయించుకున్నారు.

కడచిన ఏడాది తిరుచిరాపల్లి, పాలయంకొటెలలో జరిగిన సంఘటనలపై విచారణ జరిపిన న్యాయ విచారణ సంఘాలు, పోలీసులపై విమర్శలు చేయడంతో విద్యార్థుల ఆందోళన జరపడంవల్ల. నెలరోజుల నుంచి చాలా కాలేజీలు రాష్ట్రవ్యాప్తంగా మూతపడి వున్నాయి.

రాష్ట్రంలో ఉన్నతాధికారుల బదిలీలు

హైదరాబాద్, జనవరి 2— శ్రీ కె. పురుషోత్తమనాయుడు సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టరుగా నియమితులయ్యారు. గుంటూరు జిల్లా డి ఆర్ ఓ గా పనిచేస్తున్న శ్రీ టి. మునివెంకటప్పను శ్రీకాకుళం జిల్లా కలెక్టరుగా బదిలీచేశారు.

రెవిన్యూ బోర్డు కార్యదర్శిగావున్న సయ్యద్ మహ్మద్ అలీఖాన్‌ను వ్యవసాయ శాఖ డైరెక్టరుగా నియమించారు.

సంగ్రహ వార్తలు

వారానికి పది రోజులు

న్యూఢిల్లీ, జనవరి 1— వారానికి పది రోజులు, సంవత్సరానికి పది నెలలు వుండాలని. ఇందువల్ల "మెట్రిక్" క్యాలెండర్ రూపొందించడానికి తోడ్పడుతుందని పైమాట్ల దళ అధికారి నేడు ప్రతిపాదించారు.

నేడే సోవియెట్ మంత్రిమండలి

న్యూఢిల్లీ, జనవరి 1— భారతదేశంలోని వివిధ పెట్రోలు గనులను అభివృద్ధిపరచడానికి సోవియెట్ పెట్రోలు పరిశ్రమ శాఖ మంత్రి శ్రీ పి డి. పసిన్ జనవరి మూడవ తేదీన ఇక్కడకు వస్తున్నారు. భారతదేశంలో పెట్రోలు పరిశోధన, ఉత్పత్తి కార్యక్రమం తీవ్రతరం చేసేదృష్ట్యా ఆయన ఈ అధ్యయనం చేస్తాడు.

యు. పి. ప్రభుత్వోద్యోగులకు కరవుభత్యం పెంపు

లక్నో, జనవరి 1— రాష్ట్ర ప్రభుత్వం తన ఉద్యోగులలో మొదటి తరగతి ఉద్యోగులకు మినహా మిగిలినవారికి కేంద్ర ప్రభుత్వోద్యోగులతో సమానంగా కరవుభత్యం మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది.

దీనివల్ల ప్రభుత్వానికి 24.4 కోట్లు ఖర్చవుతుంది.

భవనం కూలి ముగ్గురి మృతి

కలకత్తా, జనవరి 1— నగరంలోని వాణిజ్య కూడలిలో నేడు పెక్కు అంతస్తులు గల భవనం కూలిపోగా ముగ్గురు చనిపోయారని. ఎదుగురికి తీవ్రంగా గాయాలు తగిలాయని పోలీసులు తెలియజేశారు.

పాకిస్తాన్‌లో పెట్రోలు ధర గ్యాలన్ తొమ్మిది రూపాయలు

న్యూఢిల్లీ, జనవరి 1 — పెట్రోల్ ధర గ్యాలన్‌కు తొమ్మిది రూపాయలుగా నిర్ణయిస్తూ పాకిస్తాన్ ప్రభుత్వం ప్రకటన చేసింది ఈ కొత్తధరలు వెంటనే అమలులోనికి వస్తాయని పాక్ రేడియో పేర్కొన్నది.

ఢిల్లీలో జూనియర్ డాక్టర్ల సమ్మె

న్యూఢిల్లీ, జనవరి 2— ఇక్కడి ఆసుపత్రి జూనియర్ డాక్టర్లు ఉద్యోగ పరిస్థితులు మెరుగుపర్చాలని. గృహవసతి పోక్యాలు కల్పించాలని కోరుతూ ప్రారంభించిన సమ్మెలో మరికొందరు హౌస్‌సర్జన్లు నేడు పాల్గొనడంతో అది ఎనిమిది ఆసుపత్రులకు వ్యాపించింది.

సమ్మెలో రెండు వేలమందికి పైగా పాల్గొంటున్నారని నేడు రెండవరోజు కూడా సమ్మె జయప్రదంగా కొనసాగిందని జూనియర్ డాక్టర్ల ప్రతినిధి తెలిపారు

సీనియర్ డాక్టర్లు అత్యవసర కేసులను చూస్తున్నారని అసుపత్రుల అధికారులు చెప్పారు.

ఆరోగ్యశాఖలో అవినీతి నిర్మూలన

ప్రభుత్వంతో సహకరించవలసిందిగా మంత్రి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 2— వైద్యశాఖలో అవినీతి, లంచగొండితనం నిర్మూలించడానికి, ఆసుపత్రుల నిర్వహణను అభివృద్ధిపరచడానికి ప్రభుత్వంతో సహకరించవలసిందిగా ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ రామల్లు కార్మిక నాయకులను మొన్న విజ్ఞప్తి చేశారు.

వైద్య, ఆరోగ్యశాఖ ఉద్యోగుల ప్రతినిధుల సమావేశంలో మొన్న ఆయన ప్రసంగిస్తూ, కార్మికుల అవరిష్కృత సమస్యలను జాప్యంచేయకుండా పరిష్కరించగల నని హామీ ఇచ్చారు

ఉద్యోగుల బదిలీలు, క్రమశిక్షణా వ్యవహారాలను కార్మిక సంఘాలు చేపట్టరాదని ఆయన సూచించారు

మంత్రి ఏర్పాటుచేసిన ఈ సమావేశానికి శ్రీయుతులు జి. సం-వరెడ్డి. డాక్టరు రాజబహదూర్‌గౌడ్. కె. ఎం. ఖాన్. ఉద్యోగుల సంఘాల నాయకులు హాజరయ్యారు.

జిల్లాప్రచారం సమన్వయంసంఘం

ప్రతి జిల్లాకు ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 2 — ప్రతి జిల్లాకు ప్రచార విధానాల సమన్వయ సంఘాలను రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసింది జిల్లా పౌరసంబంధాల శాఖాధికారి కన్వీనర్‌గాను, కేంద్ర ప్రభుత్వం ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ కో-కన్వీనర్‌గాను వుంటారు జిల్లా కలెక్టర్ చైర్మన్ కమిటీలో ఇతర సభ్యులు: అసిస్టెంట్ డైరెక్టర్, జిల్లా వెటర్నరి ఆఫీసర్. పశ్చిమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్. మత్స్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్, పాఖీపీ ప్లానింగ్ ఆఫీసర్, హెల్త్ ఆఫీసర్, ఉమన్ వెల్‌ఫేర్ ఆఫీసర్, మాస్ ఎ

డాక్టర్ ఎల్లాప్రగడ చిత్రం ఆవిష్కరణ

కర్నూలు మెడికల్ కాలేజీలో

కర్నూలు, జనవరి 2— చండీపుర్‌లోని మెడికల్ పోస్టుగ్రాడ్యుయేట్ రిసెర్చి సంస్థ డీన్ డాక్టర్ బి కె ఐకట్ ఇటీవల ఇక్కడ మెడికల్ కాలేజీలో డాక్టరు ఎల్లాప్రగడ సుబ్బారావు చిత్రాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా బి. ఎస్. ఎ రాష్ట్రశాఖ ఆధ్వర్యాన జరిగిన సభలో డాక్టర్ ఐకంత్ చిన్నపిల్లలకు వచ్చే లివర్ జబ్బుల గురించి వివరిస్తూ పెప్టిక్ రేసులను పిటుంబ చరిత్రనుబట్టి నిర్ధారించవచ్చునని అన్నారు. ఆరునెలల నుంచి మూడు సంవత్సరాలలోపు పసిపిల్లలకు, 12 సంవత్సరాలలోపు పిల్లలకు లివర్ వ్యాధులు రావడం వున్నదని ఆయన పేర్కొన్నారు.

దేశీయ వైద్య మండలి 1956 సంవత్సరం నుంచి లివర్ వ్యాధులపై పరిశోధనలు జరుపుతున్నారని అన్నారు.

సభకు దేశీయ వైద్యుల సంఘం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ ఎస్. ఎల్. శాస్త్రి అధ్యక్షత వహిస్తూ బి ఎం. ఎ ఎల్ సభ్యులుగా చేరి సంస్థను పటిష్టం చేయవలసిందని వైద్యులకు విజ్ఞప్తి చేశారు.

బి ఎం. ఎ. రాష్ట్ర శాఖ మాజీ అధ్యక్షులు డాక్టర్ జె వి ఆర్. శర్మ మాట్లాడుతూ గిడుమూరి, ఎల్లాప్రగడ, అరస్టు చిత్రాలను రాష్ట్రంలోని మూడు యూనివర్శిటీలలోను ఆవిష్కరించి వారి పేరి మూడు స్మారకోపన్యాసాలను ఏర్పాటు చేసినట్లు తెలియచేశారు

మెడికల్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ శుంఠశేఖర్, డాక్టర్ ఎల్లాప్రగడ సుబ్బారావు జీవిత విశేషాలపై వివేచనను చదివారు.

కొలుత బి ఎం ఎ కర్నూలు శాఖ కార్యదర్శి డాక్టర్ ఎ వి ఎస్ రెడ్డి ముఖ్యఅతిథిని సభికులకు పరిచయం చేశారు. కర్నూలు మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ డి భాస్కరరెడ్డి అతిథులకు, సభికులకు స్వాగతం చెప్పారు. డాక్టర్ అల్తాఫ్ హుసేన్ వందన సమర్పణ చేశారు.

అల్లీనగరంలో మంచినీటి కొరత

జిల్లా అధికారులకు గ్రామ ప్రజల విజ్ఞప్తి

మదిర, జనవరి 2— మదిర తాలూకా మడుపల్లి శివారు అల్లీనగరంలో మంచినీటి కొరత తీవ్రంగావుందని, వెంటనే ప్రభుత్వం మంచినీటి కరవు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ ప్రజలు ఇటీవల జిల్లా కలెక్టరుకు, పరిషత్ చైర్మన్‌కు, ఇతర అధికారులకు విజ్ఞాపన పత్రం సమర్పించారు.

వెయ్యిమంది జనాభాగల ఆ గ్రామంలో 30 బావులు వున్నప్పటికి. వాటిలో నీరు లేదని. మైలున్నర దూరంలో వున్న వైరా నదినుంచి నీరు తెచ్చుకోవలసివస్తున్నదని ఆ పత్రంలో పేర్కొన్నారు. ఎద్దులను అమ్ముకునే పరిస్థితి ఏర్పడిందని. పేద రైతులు, కూలీలు చలపడోతున్నారని ఆ పత్రంలో వివరించారు.

రిగ్గులద్వారా బావులను లోతుగా త్రవ్వించి నీరు రెండు సంవత్సరాలుగా వున్న మంచినీటి సమస్యను పరిష్కరించవలసిందని వారు ఆ పత్రంలో విజ్ఞప్తి చేశారు.

ప్రకాశం జిల్లా పరిషత్తు సమావేశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఒంగోలు, జనవరి 2— ప్రకాశం జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశం ఇటీవల పరిషత్తు చైర్మన్ శ్రీ డి. వి రమణారెడ్డి అధ్యక్షతన జరిగినది జిల్లా కలెక్టరు శ్రీ టి ఆర్ ప్రసాద్ పాల్గొన్నారు.

సభ్యత్వాలను కోల్పోయిన సభ్యులను తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు

జావలి—పెదవవని రోడ్డును 9/5 నుంచి 14/0 మైలు వరకు నెల్లూరు జిల్లా పరిషత్తు అప్పగించారు

జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖలకు హరిజన ఇండస్ రూ. 1 30,000లను ప్రభుత్వం మంజూరుచేయగా, ప్రభుత్వంవారు భూసంస్కరణ చట్టం పెట్టినందున. 35 501-15 లు మాత్రమే ఖర్చు యాయి.

శాసనసభ్యులు శ్రీ ఆరేటి కోటయ్య, మద్దిపాడు సమితి అధ్యక్షులు శ్రీ మోపిరి పున్నయ్యచౌదరి, పొదిలి, గిద్దలూరు, మార్కాపురం సమితుల అధ్యక్షులు తదితరులు చర్చలలో పాల్గొన్నారు.

ప్రకాశం జిల్లా ఫొటోగ్రాఫర్ల సభ

చీరాల, జనవరి 2—ప్రకాశం జిల్లా ఫొటోగ్రఫర్ మహాసభ ఇటీవల ఇక్కడి టౌన్‌హాల్‌లో ప్రెసిడెంటు శ్రీ శంఖం వీరయ్య అధ్యక్షతన జరిగినది

పొదిలి ప్రదర్శనకు జిల్లా సంఘం గౌరవాధ్యక్షులు శ్రీ టి. అంజయ్య ప్రారంభోత్సవం చేశారు.

వృద్ధ ఫొటోగ్రాఫర్లు శ్రీయుతులు వై. సూర్యనారాయణ పి. పార్థసారథి, పి. వాసుదేవులు, కె నాగేంద్రుడుగార్లను సత్కరించారు

దాదాపు పోటీలో గెలిచిన వారికి శ్రీ ఎన్నూరు వెంకయ్య బహుమతులను పంచారు.

శ్రీ కె వి కృష్ణారావు వందన సమర్పణతో సభ ముగిసింది.

షెడ్యూల్డ్ కులాల స్కాలర్‌షిప్‌లకు దొంగ సర్టిఫికెట్లు

ముఖ్యమంత్రికి మాజీ శాసనసభ్యుని ఫిర్యాదు

హైదరాబాదు, జనవరి 2— మాజీ శాసనసభ్యుడు శ్రీ పి. రామస్వామి రాష్ట్ర ముఖ్యమంత్రికి వైద్య, ఆరోగ్య శాఖ మంత్రికి సమర్పించిన విజ్ఞాపన పత్రాలలో మెడికల్ తదితర కాలేజీలలోని పిక్కు మంది సమర్థ హిందూ విద్యార్థులు తప్పుడు సర్టిఫికెట్లు దాఖలుచేసి షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు ఉద్దేశించిన స్కాలర్‌షిప్పులను లీజుకొంటున్నట్టు పేర్కొన్నారు.

దొంగ సర్టిఫికెట్లు ఇస్తున్నవారిని, వాటిని ఉపయోగిస్తున్న ఇతర కులాల విద్యార్థులను కఠినంగా శిక్షించాలని ముఖ్యమంత్రిని కోరారు.

పాల్వంచ విద్యుత్ కళాభారతి

నూతన కార్యవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, జనవరి 2— వాల్వంచలోని భద్రాచలం ఎలక్ట్రిసిటీవారి విద్యుత్ కళాభారతి వార్షిక సమావేశం ఇటీవల జరిగింది. ఈ కింది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు:

పేట్రన్స్: శ్రీయుతులు వై. శ్రీరాములు, ఎం. రహమతుల్లాఖాన్, బి ఎల్. నరసింహయ్య, ఎం. వై. వారి

సలహాదారులు: సర్వశ్రీ ఆర్. ఎస్ ఎస్. మూర్తి మార్టిన్, వై. సాంబశివరెడ్డి

అధ్యక్షులు, శ్రీ కె కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు శ్రీ ఎం. క్యాసుసుందర్, కార్యదర్శి: శ్రీ పి వి. రామశాస్త్రి, కోశాధికారి. శ్రీ కె. రాములు.

విద్యుత్ కళా భారతి ఆధ్యర్యాన ప్రభుత్వ ఆంధ్రప్రదేశ్ నాటికల పోటీలు పాల్వంచలో మార్చి 24 వ తేదీనించి జరుగుతాయి. వచ్చే నెల 24 వ తేదీనాటికి పోటీలో పాల్గొనదలచినవారు తమ ఎంట్రీలను "శ్రీ సిహెచ్ తిరుపతిరావు కార్యదర్శి, విద్యుత్ కళాభారతి-ఎఫ్-126, బి కాలనీ, కొత్తగూడెం. థర్మల్ పవర్ స్టేషన్, పాల్వంచ చిరునామాకు పంపవలసివున్నది.

క్రీడోత్సవం

కొత్తగూడెం, జనవరి 2 — స్థానిక థర్మల్ పవర్ స్టేషన్ వర్కర్స్ క్లబ్బు వారు ఖమ్మం, వరంగల్లు జిల్లాలకు రెండు రోజులపాటు జిల్లా స్థాయి క్రీడోత్సవాలను నిర్వహించారు.

సుంకెంపు సభకు థర్మల్ పవర్ స్టేషన్ ప్రాజెక్టు మేనేజరు శ్రీ వై. శ్రీరాములు అధ్యక్షతవహించారు. సూపరింటెండింగ్ ఇంజినీర్ శ్రీ రహమతుల్లాఖాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శ్రీ కృష్ణమూర్తి బహుమతులను పంచారు. కార్యదర్శి శ్రీ జి. గోపాలరెడ్డి నివేదికను సమర్పించారు.

ఫలితాలు: వాలీబాల్. డోర్నకల్లు బాల్ బ్యాడ్మింటన్: కె.టి.పి ఎస్. పాల్వంచ. కబడ్డీ: జవహర్ మెమోరియల్ అసోసియేషన్ కొత్తగూడెం

కర్నూలు జిల్లా అభివృద్ధి సమస్యలు

సమాలోచన సంఘం చర్చలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, జనవరి 2— కర్నూలు జిల్లా అభివృద్ధి సమస్య గురించి చర్చించేందుకు జిల్లా సమాలోచన సంఘం ఇటీవల కలెక్టర్ కార్యాలయంలో సమావేశమైనది. సమావేశానికి కలెక్టరు శ్రీ టి ఎస్. ఆర్. రావు అధ్యక్షత వహించారు.

జిల్లాలో ప్రధానమైన బ్యాంకింగ్‌వున్న సిండికేట్ బ్యాంకు, బ్యాంకు బ్రాంచీలన్నీ కేంద్రాలు జిల్లాలో 12 వున్నాయని గమనించి. జిల్లా సత్వర అభివృద్ధికై బ్రాంచీలు ప్రారంభించేందుకు కొంత ధనాన్ని మంజూరుచేసింది రిజర్వు బ్యాంకు ప్రతినిధి శ్రీ రాజగోపాలన్ కూడా సమావేశానికి హాజరైనారు

కొయ్యలగూడెం సమితిలో హరిజన సంక్షేమానికి కృషి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొయ్యలగూడెం, జనవరి 2 — ఇటీవల పశ్చిమ గోదావరి జిల్లా కొయ్యలగూడెం సమితి స్థాయీసంఘ సమావేశాలు ప్రెసిడెంటు శ్రీ బోల్నాటి సూర్యనారాయణ అధ్యక్షతన జరిగాయి. ఇన్-చార్జి బిడిఓ టి సూర్యనారాయణ అజెండాను సమర్పించారు.

హరిజన హాస్టళ్ళలోని బాలబాలికలకు దుప్పట్లు, చాపలు తదితరసామగ్రి ఇవ్వడానికి హరిజనుల ఉపయోగం కొరకు ప్రాథమిక పాఠశాలభవనాలు పంచినీటి సౌకర్యాలు రూ 70 వేలను వీరు మంజూరు చేశారు.

ఆరాధనోత్సవాలు

ఏలూరు, జనవరి 2— పశ్చిమ గోదావరిజిల్లా ఏలూరులో ఈనెల ఆరు నుంచి 12 వ తేదీ వరకు త్యాగరాజ, నారాయణదాస, పురందర దాసుల ఆరాధనోత్సవాలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా ఆరోజుల్లో [illegible]

రాజధానిలో శాంతిమహాసభలు

నాలుగవ తేదీన

శ్రీ వి. సి. శుక్లాచే ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 1— అఖిలభారత శాంతి మండలి సమావేశాలు ఈ నెల నాలుగవ తేదీ నుంచి మూడు రోజుల పాటు నగరంలో జరుగుతాయని ప్రపంచ శాంతి మండలి ప్రధాన కార్యదర్శి శ్రీ రమేష్‌చంద్ర నిన్న ప్రకటించారు.

నాలుగవ తేదీ సాయంత్రం ఉస్మానియా హాలులో జరిగే సమావేశాన్ని ముఖ్యమంత్రి శ్రీ జె వెంగళరావు అధ్యక్షతన, కేంద్రంలో రక్షణ శాఖ సహాయ మంత్రి శ్రీ వి సి శుక్లా ప్రారంభోత్సవం చేస్తారు.

ఈ రోజు శ్రీ రమేష్‌చంద్ర పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచేకాక, ఎక్కడెక్కడనుంచో ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరవుతున్నారని తెలియజేశారు.

సమావేశాల ప్రాధాన్యతను శ్రీ రమేష్ చంద్ర వివరిస్తూ, దేశంలోని జాతీయ వాదులందరూ సమావేశమైతే జాతీయ సమైక్యతకు సమావేశాలు తోడ్పడుతాయని అన్నారు

దేశం ఆర్థిక స్వయం సమృద్ధి సాధించి సార్వభౌమాధికారానికి భంగం రాకుండా, భవిష్యత్తును ఆశాజనకంగా పురోగమింపజేయడం ఈ సమావేశాలు తోడ్పడుతాయని అన్నారు.

అఖిల భారత శాంతి మండలి కార్యదర్శి శ్రీమతి మెహిన్, ఆహ్వాన సంఘం ఉపాధ్యక్షులు శ్రీ పి. నరసారెడ్డి పత్రికా గోష్ఠికి హాజరయ్యారు

నదీజలాల వినియోగానికి సత్వర పథకాలు

రూపొందించాలని శాసన మండలి సభ్యుని విజ్ఞప్తి

హైదరాబాద్ జనవరి 2— కృష్ణా నదీ జలాల ట్రిబ్యునల్ అవార్డుపై శాసన మండలి సభ్యుడు శ్రీ వై. వి. కృష్ణారావు వ్యాఖ్యానిస్తూ. కోయ్నాడామ, జూరాలహిద్రో ఎలక్ట్రిక్ పథకాలనుంచి అరేబియా మహాసముద్రంలోకి మళ్ళిస్తున్న నీటిపై ట్రిబ్యునల్ పరిమితులు విధించడం మంచిదయింది అన్నారు.

కృష్ణా జలాలలో మన వాటా నీటిని పూర్తిగా, త్వరగా వినియోగించుకునేందుకు వెంటనే పథకాలు రూపొందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు కృష్ణాజలాల ద్వారా దర్శి, పొదిలి, కనిగిరి, ఆత్మకూరు తాలూకాలు, కడప, కర్నూలు జిల్లాలలోని భూములను సాగుచెయ్యాలని కూడా ఆయన సూచించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో జూరాల ప్రాజెక్టును పూర్తి చేయాలని ఆయనకోరారు.

మొత్తంమీద తీర్పు సక్రమంగానే వుందని. అన్ని రాష్ట్రాలను సమదృష్టితో చూడాలని వ్యాఖ్యానించారు.

డాడేపల్లిగూడెం న్యాయవాదుల సంఘం నూతన కార్యవర్గం

డాడేపల్లిగూడెం, జనవరి 1—స్థానిక న్యాయవాదుల సంఘం నూతన కార్యవర్గానికి ఈ కింది వారు ఇటీవల ఎన్నికయ్యారు.

అధ్యక్ష, ఉపాధ్యక్షులు శ్రీయుతులు వి రెడ్డెప్పు, బి వి రత్నం కార్యదర్శి: శ్రీ బి కృష్ణంరాజు, సంయుక్తకార్యదర్శి: శ్రీ ఎస్ గోపాలకృష్ణ, పద్యులు శ్రీయుతులు ఎం. వి. రత్నం, ఎ.ఎస్.ఆర్. సుబ్రహ్మణ్యం, సి ఎస్. కోటేశ్వరరావు. ఎస్. వి నారాయణరావు. ఆర్. వెంకటేశ్వరరావు

పీడరు గుమాస్తాల సంఘం

ఇటీవల ఇక్కడి ఏర్పాటైన ఎత్తిపు గోదావరి జిల్లా అర్బోటేస్ క్లర్కుల పెడరేషన్ కార్యవర్గానికి ఈ కిందివారు ఎన్నికయ్యారు.

అధ్యక్షులు శ్రీ కె కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు శ్రీ కె చలపతిరావు. కార్యదర్శి శ్రీ ఎం. వి. శ్రీరామమూర్తి పరిశీలకులు సభ్యులుగా ఎన్నికయ్యారు.

సరసరావుపేటలో శ్రీ బి. సీతారామగుప్తకు పి ఎచ్. డి

సరసరావుపేట, జనవరి 2— గుంటూరు జిల్లా సరసరావుపేట లయన్స్ క్లబ్బు అధ్యక్షులు శ్రీ బి సీతారామగుప్త ప్రమోషన్‌తో విజయవాడ డ్రయింగ్ సేవర్సిల్ సూపరింటెండెంటు ఇంజనీరుగా బదిలీ అయిన సందర్భంగా ఆయనకు మొన్న లయన్స్ క్లబ్బువారు అభినందన సభ జరిపారు.

సర్వశ్రీ కె కాశీరామారావు, కె. సూర్యనారాయణరెడ్డి, టి రామకోటయ్య, ఎస్. కోటిరెడ్డి మరికొందరు శ్రీ గుప్త గుణగణాలను, సేవా దృష్టిని ప్రశంసించారు.

జోన్ చైర్మన్ శ్రీ సి వి ఎస్. ధన్ నూతన సభ్యులచేత ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యదర్శి శ్రీ ఎస్. పాల కొండయ్య అభినందనతో సభ ముగిసినది.

లయన్ లేడీస్ క్లబ్బు ఆధ్యర్యాన నిర్వహించే ఉచిత కుట్టు ఎని శిక్షణ కేంద్రానికి శ్రీమతి వై. రాజరాజేశ్వరి ప్రారంభోత్సవం చేశారు.

సభకు లయన్స్ క్లబ్బు ప్రెసిడెంట శ్రీ పి సీతారామంపై అధ్యక్షతవహించారు.

లయన్ లేడీస్ క్లబ్బు అధ్యక్షులు శ్రీమతి వి అన్నపూర్ణ పాలకుర్లు కార్యదర్శి [illegible]

న్యూఢిల్లీలోని ఆంధ్ర ఎడ్యుకేషన్ సొసైటీ తనకు చేసిన సన్మానానికి సమాధానమిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు. ఆయనకు కుడివైపున ఆర్థిక మంత్రి శ్రీ సూకల రామచంద్రారెడ్డిని, ఎడమవైపున సొసైటీ అధ్యక్షులు శ్రీ బుర్రా వెంకటప్పయ్యను చూడవచ్చు

ఖమ్మంజిల్లాలో పాడి పరిశ్రమ అభివృద్ధి

కార్పొరేషన్ అధికారి హామీ

కొత్తగూడెం, జనవరి 2— కొత్తగూడెం ఎంపాయీస్ సమితి ఆఫీసువద్ద వారి ఉత్పత్తిదారులను, వినియోగదారులను ఉద్దేశించి ఇటీవల ప్రసంగించారు వారి పరిశ్రమ అభివృద్ధి కార్పొరేషన్ చేసిన టింగ్ డెక్టర్ శ్రీ ఎం గోపాలకృష్ణన్ ఖమ్మం జిల్లాలో కూడా త్వరలో కార్పొరేషన్ కార్యకలాపాలు ప్రారంభించగలమని హామీ ఇచ్చారు. కార్పొరేషన్ నిర్ణయించిన రేటు ప్రకారం పాలు అమ్మడంద్వారా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ శ్రీ ఆర్. పార్థసారథి కొత్తగూడెంలో ప్రారంభించే పాల శీతలీకరణ కేంద్రాన్ని త్రిజిల సహకారంతో త్వరలో వాంబాడి ఫ్యాక్టరీగా మార్చగలన్న ఆశాభావాన్ని వెల్లడించారు.

పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ ఎ సీతారామారావు అతిథులను స్వాగతం చెప్పారు. ఆయనతోపాటు పలువురు పాల్గొన్నారు. సమావేశానికి ఎం. ఎల్. ఎ. వాసుదేవరావు అధ్యక్షత వహించారు. పాలకొల్లు పై ఎమిల్లిప్పు అసోసియేషన్ వారు పాల్గొన్నారు. పాల సరఫరాదారులు సంఘంవారు లు రాలు సంఘంవారు, పాల సరఫరాలు చేయలయిన ఇతర సంఘాలవారు శ్రీ బొందాడి వెంకట్రావుగారు, సూతన పద్ధతులతో ప్రయోజనాలు శీతారామమూర్తి సత్కరించారు

సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ శ్రీ ఆర్. పార్థసారథి కొత్తగూడెంలో ప్రారంభించే పాల శీతలీకరణ కేంద్రాన్ని ప్రజల సహకారంతో త్వరలో వాంబాడి ఫ్యాక్టరీగా మార్చగలన్న ఆశాభావాన్ని వెల్లడించారు.

పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ ఎ సీతారామారావు అతిథులను స్వాగతం చెప్పారు. ఆయనతోపాటు పలువురు పాల్గొన్నారు. సమావేశానికి ఎం. ఎల్. ఎ. వాసుదేవరావు అధ్యక్షత వహించారు.

శ్రీ తుమ్మల సీతారామమూర్తి కవితాపాటవం

పాలకొల్లు వాణిజ్యమండలి సన్మానసభలో ప్రస్తుతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పాలకొల్లు, జనవరి 2—"రెటగ్రేలంక", "కళాప్రపూర్ణ" శ్రీ తుమ్మల సీతారామమూర్తి 60 వ జన్మదినోత్సవం పట్టణ గోదావరిజిల్లా పాలకొల్లులో ఇటీవల వాణిజ్య మండలివారి ఆధ్వర్యాన జరిగినది సమితి ఛాంబరు ప్రెసిడెంటు శ్రీ రేవాక నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

పాలకొల్లు పై ఎమిల్లిప్పు అసోసియేషన్ వారు, పౌరులు, కవులు సంఘంవారు లు రాలు సంఘంవారు, పాల సరఫరాలు చేయలయిన ఇతర సంఘాలవారు శ్రీ బొందాడి వెంకట్రావుగారు, సూతన పద్ధతులతో ప్రయోజనాలు శీతారామమూర్తి సత్కరించారు

సమావేశానికి అధ్యక్షత వహించిన ఎండితరని శ్రీ మధురాంతకం రాజారావు ప్రారంభిస్తూ శ్రీ తుమ్మల సీతారామమూర్తి కవిత్వం పరిషత్తును ఆయన గుణగణాలు స్థానిక కాలేజి తెలుగు లెక్చరర్ శ్రీ ఆర్ ఎస్ ఎదర్నా పాటలు కవిగారి రచనలలోని భావములను, భావా గాంభీర్యాన్ని తెలుగు దనాన్ని రాష్ట్రాభిమానాన్ని వ్యక్తం చేశారు.

గుంటూరు జిల్లా తాడికొండ ఓరియంటల్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ నార్ల గురుప్రసాదరావు కవిగారి రచనలను సమీక్షించి ముఖ్యంగా ఆంధ్ర చరిత్రను కళామయం చేసి సాహిత్యంలో శాశ్వత స్థానాన్ని కల్పించారని ప్రస్తుతించారు.

శ్రీయుతులు పిట్టిపోలు కృష్ణమూర్తి పసుపులి, మన్నంబల్లి వీరేశ్వరశర్మ, ఉప్పిరామ ఇప్పిడ్యు ఎద్దాలను ఉదివారు స్థానిక రమణియల్ టాకీస్ ఆపీసరు శ్రీ జె అనుదయ్య కవిని ఎద్దాలతో సన్మానించారు.

స్థానిక రెడ్ ఇమ్యూనిస్ట్ దెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ వెంకటేశ్వర్లు రెడ్డి కవిని ఎరిదయం చేశారు.

దర్శి తాలూకాలో గ్రామీణవిద్యుదీకరణ పథకాలు

మంత్రి శ్రీ రమురామయ్యపు శాసనసభ్యుని విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 2— ప్రకాశం జిల్లా దర్శి తాలూకాలోని 67 గ్రామాలను నిర్దేశించిన ఎనికాన్ని మంజూరుచేసే విషయంలో గ్రామీణ విద్యుదీకరణ సంస్థ వద్ద తమ ఎలుబడిని వినియోగించవలసిందిగా శాసనసభ్యుడు శ్రీ అర్. మహానంద కేంద్ర మంత్రి శ్రీ రఘురామయ్యకు ఇటీవల సమర్పించిన విజ్ఞప్తి పత్రంలో కోరారు

ఈ తాలూకా లిస్ట్ ఇరిగేషన్‌పై ఆధారపడి వున్నందున బావులకు విద్యుచ్ఛక్తి సరఫరా అవసరమని, కనుక 67 గ్రామాలను రూపొందించిన ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేయాలని అయన విజ్ఞప్తి చేశారు

ఈ విషయంలో సహాయం చేయగలనని మంత్రి హామీ ఇచ్చారు

నాలుగవ తరగతి ఉద్యోగుల హైదరాబాద్ జిల్లా మహాసభ

హైదరాబాద్, జనవరి 2— రెండవ నాలుగవ తరగతి ఉద్యోగుల హైదరాబాద్ జిల్లా అనధికార మహాసభ ఇటీవల రవీంద్రభారతిలో జరిగింది ఈ మహాసభకు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ సరోజిని లూథర్ ప్రారంభోత్సవం చేయగా, జిల్లా సంఘం అధ్యక్షులు శ్రీ ఎస్. రంగయ్య అధ్యక్షతవహించారు

సభలో రెండవ నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీ ఎ. పీతయ్య కూడా ప్రసంగించారు.

డాక్టర్ ఆర్.ఎస్. నరసింహం

హైదరాబాద్, జనవరి 1— వ్యవసాయ రసాయన శాస్త్రంలో అడిషనల్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్.ఎస్.నరసింహంను విశ్వవిద్యాలయం మేనేజిమెంట్ బోర్డు సభ్యుడుగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఛాన్సలర్ నియమించారు.

ఎపివీ పిరుదుగా చేసిన శ్రీ టి అర్వల [illegible]

శ్రీ తుమ్మల సీతారామమూర్తి కవితాపాటవం

పాలకొల్లు వాణిజ్యమండలి సన్మానసభలో ప్రస్తుతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పాలకొల్లు, జనవరి 2—"రెటగ్రేలంక", "కళాప్రపూర్ణ" శ్రీ తుమ్మల సీతారామమూర్తి 60 వ జన్మదినోత్సవం పట్టణ గోదావరిజిల్లా పాలకొల్లులో ఇటీవల వాణిజ్య మండలివారి ఆధ్వర్యాన జరిగినది సమితి ఛాంబరు ప్రెసిడెంటు శ్రీ రేవాక నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

పాలకొల్లు పై ఎమిల్లిప్పు అసోసియేషన్ వారు, పౌరులు, కవులు సంఘంవారు లు రాలు సంఘంవారు, పాల సరఫరాలు చేయలయిన ఇతర సంఘాలవారు శ్రీ బొందాడి వెంకట్రావుగారు, సూతన పద్ధతులతో ప్రయోజనాలు శీతారామమూర్తి సత్కరించారు

సమావేశానికి అధ్యక్షత వహించిన ఎండితరని శ్రీ మధురాంతకం రాజారావు ప్రారంభిస్తూ శ్రీ తుమ్మల సీతారామమూర్తి కవిత్వం పరిషత్తును ఆయన గుణగణాలు స్థానిక కాలేజి తెలుగు లెక్చరర్ శ్రీ ఆర్ ఎస్ ఎదర్నా పాటలు కవిగారి రచనలలోని భావములను, భావా గాంభీర్యాన్ని తెలుగు దనాన్ని రాష్ట్రాభిమానాన్ని వ్యక్తం చేశారు.

గుంటూరు జిల్లా తాడికొండ ఓరియంటల్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ నార్ల గురుప్రసాదరావు కవిగారి రచనలను సమీక్షించి ముఖ్యంగా ఆంధ్ర చరిత్రను కళామయం చేసి సాహిత్యంలో శాశ్వత స్థానాన్ని కల్పించారని ప్రస్తుతించారు.

శ్రీయుతులు పిట్టిపోలు కృష్ణమూర్తి పసుపులి, మన్నంబల్లి వీరేశ్వరశర్మ, ఉప్పిరామ ఇప్పిడ్యు ఎద్దాలను ఉదివారు స్థానిక రమణియల్ టాకీస్ ఆపీసరు శ్రీ జె అనుదయ్య కవిని ఎద్దాలతో సన్మానించారు.

స్థానిక రెడ్ ఇమ్యూనిస్ట్ దెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ వెంకటేశ్వర్లు రెడ్డి కవిని ఎరిదయం చేశారు.

ఔషధాలు కల్తీచేసే వారికి బహిరంగ శిక్ష

వైద్య, ఆరోగ్యశాఖల మంత్రి శ్రీ కె. రాజమల్లు హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 2— ఔషధాలను కల్తీచేసేవారిని బహిరంగంగా శిక్షిస్తామని ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కె రాజమల్లు ఇటీవల ఇక్కడి హెచ్చరించారు

ఆకస్మిక అహాయక జనులను హత్యచేసే వీరిని సమాజం ఏమాత్రం సహించరాదని అన్నారు

రాష్ట్ర ఐ ఎస్ టి యు సి కార్యదర్శి శ్రీ కె ఎం ఫాన్ ఎక్కడ అధ్యక్షత వహించారు.

ఆసుపత్రులలో ఎనిచేస్తున్న నాలవ తరగతి సిబ్బందిపై ప్రజలనుంచి ఎన్నో ఫిర్యాదులు అందుతున్నాయి రోగులను దుర్భాషాదిగా చూడవలసి వుంటుంది వారి ఎవ అమర్యాదకరంగా ప్రవర్తిస్తే సహించేది లేదు" అని శ్రీ రాజమల్లు వైద్య, ఆరోగ్య సిబ్బందికి హెచ్చరిక చేశారు.

ఈ శాఖలో పోటీ సంఘాలు పుట్టుకొస్తున్నట్లు శ్రీ రాజమల్లు తమ ఆందోళనను వ్యక్తం చేశారు.

సిబ్బంది కార్యకలాపాలు సంగమంగా వృద్ధిపరిచినట్లయితే ప్రభుత్వంపుంచి వారికి అత్యధిక సహకారం లభించగలదని అని మంత్రి శ్రీ రాజమల్లు అన్నారు.

వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ కె రిపోపోడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు

కన్వీనర్ శ్రీ ఎమానుఫ్ జె తొలుత స్వాగతం చెప్పారు

పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశం

హైదరాబాదు, జనవరి 2— స్టేట్ లెజిస్లేచర్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశం 1970-71 సం పద్దులకు సంబంధించి వివిధ అంశాలు పరిశీలనకు వచ్చాయి జనవరి 8, 9, 10 తేదీలలో అనంతపురంలో

రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయపరిషత్తు

కొత్తగా అవతరణ

విజయవాడ, జనవరి 2—ఇటీవల రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు ప్రాతినిధ్యం వహిస్తున్న జాతీయ ఉపాధ్యాయ సంఘం, ఉపాధ్యాయ పరిషత్తు, ఆంధ్ర టీచర్స్ అసోసియేషన్, మరికొన్ని స్థానిక సంఘాల కార్యకర్తలు సుమారు నాలుగు వందల మంది ఆంధ్ర ప్రాంతంలోని ఎన్నెండు జిల్లాల నుంచి వచ్చి సమావేశం జరిపి "రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్" సంస్థను స్థాపించారు

మహాసభలో ఉపాధ్యాయ కార్యనిర్వాహక సభ్యులు శ్రీ పి భుజంగరావు, శ్రీ మన్నవ గిరిధరరావు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు మాట్లాడారు.

సభల కార్యక్రమాలను, నిర్వహణం కార్యక్రమాలను నిర్వహించడానికి ఈ కింది అడ్‌హాక్ కమిటీని ఎన్నుకున్నారు: అధ్యక్షులు: శ్రీ సి. సీతారామిరెడ్డి, ఉపాధ్యక్షులు: శ్రీ సి. జి. కృష్ణారావు శ్రీ పిల్లా వెంకటేశ్వరరావు, శ్రీ ఎ ఎస్. మల్లికార్జునరావు, ప్రధాన కార్యదర్శి: శ్రీ వి. ప్రభాకరరావు. కార్యదర్శులు: శ్రీ జి. సుబ్బానారాయణమూర్తి, శ్రీ పి ఎస్.ఎస్. మూర్తి, శ్రీ లక్ష్మిరెడ్డి.

జిల్లాలవారిగా ఈ కింది కన్వీనర్లను కూడా వీరు ఎన్నుకున్నారు: శ్రీకాకుళం: శ్రీ కె విశ్వేశ్వరరావు, పశ్చిమ: శ్రీ వి. రామభద్రరాజు తూర్పు గోదావరి: శ్రీ వై. వి. శర్మ, శ్రీ వి వి. సుబ్బారావు, పశ్చిమ గోదావరి: శ్రీ డి. కామేశ్వరరావు, కృష్ణా: శ్రీ టి. సుబ్బారావు

గుంటూరు: శ్రీ ఎం. వి శేషాచారి, ప్రకాశం: శ్రీ వి



రేపే విడుదల

తిరుమల టాకీస్ వారి సమర్పణలో

విజయవాడ శ్రీవెంకటేశ్వర్లు వైజాగ్: రామకృష్ణ గుంటూరు: శ్రీకృష్ణ పిక్చర్స్ రాజమండ్రి: జయశ్రీ

నిరోన్ మెత్తా ఆశాసహదేవ్ మదన్‌పురి రంజిత్ అశోక్‌కుమార్ 47

హిప్నాటిక్

సంగీతం: చక్రవర్తి కలర్: RD బిర్మన్ రమాభిరామం

శ్రీవాణి

శుక్రవారం, జనవరి 4

విజయవాడ

మ॥ 11.45 చిత్ర తరంగిణి. 12.05 కె. కన్నన్: వేణువు. 1.30 తరువాత మంత్రి కదంబ కార్యక్రమం సమర్పణ: బానపల్లి ఈరదా విజ్ఞానసమితి. సా॥ 7.45 విజ్ఞాన విశేషాలు. 8.10 శం మానవు పాట "మంచి నిమిషమే" రచన: రజని పాడినవారు: వోలేటి. 8.30 యువవాణి. 9.15 చిత్ర తరంగిణి.

హైదరాబాద్—ఎ

ఉ॥ 8.20 పాఠం సావిత్రీదేవి. సా॥ 6.30 విద్యార్థుల్ప్రపల్ల కుటుంబంలో పశ్చిమ మాత్సుల క్రమం: తాదాసుబ్రహ్మణ్యం. 8.30 లలితసంగీతం: ఎం. శాంత. 8.45 రిపోర్టర్స్ రచన: కె. రామచంద్రమూర్తి. 9.15 చిత్రీకరీకు.

హైదరాబాద్—బి

ఉ॥ 8.10 కర్నాటక సంగీతం. 8.25 చిత్ర పీ మ. 9.00 కె. ఎం. డౌసింగ్: వయోలిన్. మ॥ 2.20 పిల్మిగానే. 2.30 ప్లస్: మహమ్మద్‌రఫీ. తాలత్‌మహమ్మద్. సా॥ 5.30 సుగంధసంగీత్. 5.45 పిల్మిగానే.

మద్రాస్—ఎ

ఉ॥ 7.25 శ్రీ విష్ణు సహస్రనామం: ఎం. ఎస్. సుబ్బలక్ష్మి. 8.00 సంగీతోత్సవం: (నగరంలో జరిగే సంగీత కచేరీల నుంచి కొన్ని భాగాలు). 9.04 చిత్రగానం మా॥ 12.04 ఎం.ఎస్. వైద్యనాథన్: గాత్రం. 12.50 సంగీతకుటుంబం: ఎస్. జానకి. 1.30 పి. విశ్వనాథరావు: వేణువు. సా॥ 5.04 కోటీశ్వర అయ్యర్ కృతులు.

మద్రాస్—బి

ఉ॥ 7.45 మహిషాసురమర్దని: కెంగాలి పురం అనంతరామదీక్షితర్. మా॥ 12.40 పాశ్చాత్యసంగీతం. సా॥ 6.20 పిల్మ్‌సంగీతం. 8.30 రాజ్యలక్ష్మి. శ్రీనివాస అయ్యంగార్: వీణ. 9.15 ప్లాట్‌లైట్. 9.30 పాశ్చాత్య సంగీతం.

డా॥ రాయ్
గుప్తరోగముల నివారణ నిపుణులు

ఆనందము లేనిదే జీవితము లేదు

జీవితానందము అనుభవించ లేనివారు మా యొక్క 23 సంవత్సరముల అనుభవముతో తయారుచేసిన మందులను వాడి జీవిత సంపూర్ణ ఆనందము అనుభవించండి. నరముల బలహీనత, అమెరికన్ మిషనరీల ద్వారా బాగుచేయబడును.

రాయ్ మెడికల్ హాల్

గాంధీనగరం — విజయవాడ—3. ఫోన్ : 74658.

సంప్రదించు వేళలు : ఉదయం 8—00 నుండి రాత్రి 9—30 వరకు

[ఆదివారం కూడా ఆస్పత్రి పనిచేయును]

ప్రత్యేక విలువగల పోటీ
(ఉచిత ఎంట్రీ)

రు. 10,000/లకు విలువైన నగదు బహుమతులు గెలుపొందండి. టెలివిజన్. స్కూటర్. 4 బ్యాండ్స్ హిఫి—ఆల్ వరల్డు ట్రాన్సిస్టర్. 3 బ్యాండ్. ఆల్‌వరల్డు ట్రాన్సిస్టరు. వాచీ. కెమెరా. వగైరా, వగైరా.

ప్రశ్న: 15 (పదిహేను) నుంచి 30 (ముప్పది) వరకు గల అంకెలను ప్రశ్నన వున్న ఖాళీ గదులలో ఒక అంకెను ఒకేసారి ఉపయోగించి మొత్తం 30 (తొంబది) వచ్చునట్లు పూరింపవలయును.

క్లోజింగ్ తేదీ : 25—1—74 ఓపెనింగ్ తేదీ : 26—1—74

మీ జవాబు ఖాళీ కాగితముపై ఇంగ్లీషు లేదా హిందీలో పూర్తి అడ్రసుతో పంపండి. ఒక కుటుంబం నుంచి ఒక జవాబు మాత్రమే అంగీకరింపబడుతుంది. ప్రతి ఎంట్రెంట్ పోటీ నిబంధనల ప్రకారమే బహుమతి పొందినవారు. నిబంధనల ప్రకారం యిచ్చు తీర్మానమే శాశ్వతమైనది. చట్టబద్ధముగా న్యాయమైనది. పలితము కొరకు 40 పైసల స్టాంపులు పంపండి.

Advertisement Manager : National Trading Co,.
Post Box No. 1535, DELHI-6.

DAM/74.

ప్రపంచము యొక్క ప్రప్రథమ డెటర్జెంట్ ఉతికే బార్

సూపర్ 777

హెచ్చు తెల్లదనము, తక్కువ ఖర్చులో



సూపర్ 777 ఉతుకు ప్రపంచములో చమత్కారమైనది! ఇది క్రొత్త పార్ములా. దీనికి ఎక్కువ బట్టలను ఎక్కువ తెల్లగా, ఎక్కువ శుభ్రముగా ఉతికే సామర్థ్యము ఉన్నది—కఠిన నీళ్లలో కూడ! దీని ధర మామూలు బార్ సబ్బుల కంటె తక్కువ కూడ!

ఒక క్రొత్త రకపు ఉతికే బార్‌ను వాడడము ప్రారంభించండి—సూపర్ 777 డెటర్జెంట్ ఉతికే బార్!

shilpi hpma 6A/73 TEL

ఫోన్ నెం. : 72580

న్యూ గ్రాండ్ సర్కస్

విజయవాడ — జింఖానా గ్రౌండ్స్‌లో

రోజూ 2 ఆటలు

సా॥ 6-30, రాత్రి 9-30 గంటలకు

శని, ఆదివారములు మ్యాటినీ కలదు.

నాలుగు సింగిల్ షోస్ చేయుట ఒక పింత ప్రదర్శన

10-1-74 నుండి మచిలీపట్నంలో గొప్ప ప్రారంభం

"డబ్బుకోసమా మీ చింత?"

"నాకు లేదు సుమండి

డబ్బుకోసమేనా మీ చింత?
మార్గదర్శి ఉన్నది మీ చెంత!

మార్గదర్శి

చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

సెంట్రల్ ఆఫీసు: అబిడ్ సెంటర్, హైద్రాబాద్

బ్రాంచీలు: హైద్రాబాద్, సికింద్రాబాద్, వరంగల్, విజయవాడ, గుంటూరు, కర్నూలు, నెల్లూరు, రాజమండ్రి, కాకినాడ, విశాఖపట్నం

మార్గదర్శి సభ్యులకు డబ్బుగురించి చింత వుండదు. మీరుకూడా వారిలాగానే నిశ్చింతగా ఉండవచ్చు. మీ వీలునుబట్టి, నిర్ణీత కాలపరిమితులలో, తెలివిగా పొదుపు చేయండి. అత్యవసర సమయంలో కోరిన వెంటనే కావలసిన మొత్తం పొందండి. ఏ పద్ధతిలో అయినా, మార్గదర్శిలో మీరు పొందే డివిడెండ్ల మూలంగా, మీకులాభం చేకూరుతుంది. ఎంతో మంచి పద్ధతి. ఏమంటారు? కాబట్టి, మీరు మార్గదర్శి సభ్యులై, డబ్బుచింతలకు శాశ్వతంగా దూరమై ఉండటానికి ఇదే మంచి తరుణమని మీరు భావించడంలేదా? ఇంకా ఎక్కువ వివరాలు తెలుసుకోడానికి, మీ దగ్గర్లో ఉన్న మార్గదర్శి కార్యస్థానానికి దయచేయండి.

కొత్త చిట్టీలు

50000 రు.1000 నెలకి 50 నెలలు
20000 రు. 400 నెలకి 50 నెలలు • 5000 రు. 100 నెలకి 50 నెలలు
10000 రు. 200 నెలకి 50 నెలలు • 2500 రు. 100 నెలకి 25 నెలలు
5000 రు. 200 నెలకి 25 నెలలు • 2500 రు. 50 నెలకి

ఆంధ్రలోని అన్నిముఖ్య కేంద్రాలలో...

నేడే విడుదల

మ్యాట్నీతో ప్రారంభం!



శ్రీశ్రీనివాసా కంబైన్స్

నిర్మాత: వి. రామకృష్ణ; సంగీతం: చక్రవర్తి

ఆంధ్ర: భానుపిక్చర్స్ (విజయవాడ)

అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ, తుని

టెండరు నోటీసు

తుని సరియు కిర్లంపూడి మార్కెట్ యార్డులలో ఈ దిగువ తెల్పిన పనులు చేయుటకు పేర్కొను నీటువేసిన "టెండర్లు" పి. రట్నం ఎడ్డికెటర్, టిల్లాంరిపర్, మునిసిపాలిటీ మరియు పంచాయతీ కార్యాలయములో రిజిష్టరు కాబడిన కంట్రాక్టరుల నుండి 25-1-74 సాయంత్రం 3.00 గంటలవరకు అగ్రికల్చరల్ మార్కెట్‌కమిటీ తుని చైర్మన్‌గారిచేగాని వారిచే అనుమతి పొందిన వారిచేగాని మార్కెట్ కమిటీ కార్యాలయమువద్ద నీటువేసిన టెండర్లు స్వీకరింపబడి. అదేరోజు సాయంత్రం 4.00 గంటలకు పదవ టెండర్లు అన్నిటి హాజరైయుండు టెండరుదార్ల సమక్షమున తెరవబడును.

వ. నెం.	పని వివరము	అంచనా వేయబడిన విలువ	పని పూర్తి చేయు కాలము	ధరావత్తు సొమ్ము	టెండర్ షెడ్యూలు ఖరీదు	కంట్రాక్టు పద్ధతి
	మార్కెట్ యార్డు, తుని	రు.		రు.	రు.	
1.	ఆఫీసు బిల్డింగు కట్టుట	50.000/—	4 నెలలు	1250/—	15/—	యల్.ఎస్.
2.	కవర్డు ప్లాటుఫారమ్ కట్టుట 100'×30' సైజు	12.700/—	2 నెలలు	320/—	10/—	యల్.ఎస్.
3.	ఓపెన్ పాట్‌ఫారమ్ కట్టుట 80'×30' సైజు	12.000/—	2 నెలలు	300/—	10/—	యల్.ఎస్.
4.	పశువులు త్రాగు నీటి కుండీలు (రెండు) కట్టుట 11'×3' సైజు	2.300/—	1 నెల	60/—	5/—	యల్.ఎస్.
	మార్కెట్ యార్డు, కిరంపూడి					
5.	కవర్డు ప్లాట్‌ఫారమ్ కట్టుట 100'×30' సైజు	12.700/—	2 నెలలు	325/—	10/—	యల్.ఎస్.
6.	ఓపెన్ పాట్‌ఫారమ్ కట్టుట 80'×30' సైజు	12.500/—	2 నెలలు	310/—	10/—	యల్.ఎస్.
7.	పశువులు త్రాగు నీటి కుండీలు (రెండు) కట్టుట 11'×3' సైజు	2.200/—	1 నెల	55/—	5/—	యల్.ఎస్.

టెండరు షెడ్యూలు మరియు ధరఖాస్తులు తునిలో పై పదహరించిన కార్యాలయమునుండి ఖరీదు చెల్లించి పనిచేయు దినములలో 15-1-74 నుండి 24-1-74 వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు పొందవచ్చును. టెండరు షెడ్యూలు కొన్న ఖరీదు ఎట్టి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు

మిగతా వివరములకు పై కార్యాలయము పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును.

(సం) ఎం. పాపారావు,
సెక్రటరీ
31-12-73

(సం) తోట పద్మరాజు,
చైర్మన్,
అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ.
తుని.

కొవ్వూరు మునిసిపాలిటీ

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయునదేమనగా 1920 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ఏరియా) ప్రాథమిక విద్యాపట్టములోని సెక్షను 35 లోని అధికారములను పురస్కరించుకొని ది 1-4 74 తేదీ నుండి కొవ్వూరు మునిసిపల్ ఏరియాలోని ఆస్థులపై ఈ దిగువ షెడ్యూలులో నుదహరించిన రేట్ల ప్రకారము. పాత తీర్మానములను రద్దుపర్చుతూ. విద్యాపన్ను రేట్లు రివైజుచేయుచూ. విధించుటకు ది 20-12-1973 తేదీ నెం. 199 గల తీర్మానములో కొన్నిలోపాలు సంకల్పించియున్నారు. గనుక పదరు రివైజు రేట్లు ప్రకారము విద్యాపన్ను విధించుటకు ఎటి ఆక్షేపణలుగాని. సలహాలుగాని యున్నయెడల ఈ ప్రకటన తేదీ లగాయతూ ఒకనెల రోజులలోగా కొవ్వూరు మునిసిపల్ కమిషనరు & స్పెషలు ఆఫీసరుగారికి వ్రాతమూలముగా తెలుపుకొనవలెను. ఏకాలములోగాని ఆక్షేపణలుగాని. సలహాలుగాని విచారింపబడవు.

విద్యా పన్ను
షెడ్యూలు

మునిసిపల్ సరిహద్దులలోయున్న భవనములపైనను, ఖాళీ స్థలములపైనను మరియు వ్యవసాయ భూములపైనూ 1920 సం॥ రపు ప్రాథమిక విద్యా పట్టములో 35 సెక్షను ప్రకారము రివైజు విద్యా పన్ను రేట్లు.

పదవ నెం.	ఆస్తి వివరము	ప్రస్తుతము అమలులో వున్న విద్యా పన్ను	ది. 1-4-74 నుండి విధింపబడు (రివైజు) విద్యా పన్ను
1	2	3	4
1.	ఇంటి మరియు ఇండ్లచే ఆక్రమింపబడి మరియు అనుకొనియున్న స్థలములపై	ఇంటి పన్నుపై నూటికి సంవత్సరమునకు 3 %	ఆస్తి పన్నుకు అదనముగా సంవత్సరమునకు అద్దె విలువపై 5%
2	ఖాళీ స్థలములపైన...	క్యాపిటల్ విలువపై నూటికి సం॥ రమునకు 1/10%	క్యాపిటలు విలువపై నూటికి సం॥నకు 1/10% (రేటులో మార్పులేదు)
3	వ్యవసాయ భూములపైన...	ఆంధ్ర ప్రదేశ్ లవట్టం 1965 ప్రకారము సం॥రపు విలువపై నూటికి సం॥నకు 5%	ఆంధ్ర ప్రదేశ్ లవట్టం 1965 ప్రకారము సం॥రపు విలువపై నూటికి సం॥నకు 5%

(సరా: పదవ నెం. 2. మరియు కిరు గల ఆస్థులపై విద్యాపన్ను ప్రస్తుత మున్న రేట్లే విధింపబడును)

(సం) వి.వి. కృష్ణయ్య,
కమీషనరు & స్పెషలాఫీసర్.

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd; Vijayawada-10
Editor : Narla Venkateswara Rao